నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Tursday 23-5-2024 Pages :10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 44 Rs 6.00










## Corruption Become Life Line For Officials

# Corruption Rampant In Government Departments



Scan QR to hear and read this news in our Netidhatri



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- They never care anybody till caught in red handed
- Arrogance remain in their blood
- Proud filled officials with disrespect attitude
- They never bother about common people
- They never behave properly with those visit offices
- Bribes spread everywhere in the offices
- Everybody has to pay whatever they demand
- Even for signature their demand is high
- They never leave poor people also.
- Pay lakhs they demand and get work done
- If caught in red handed they act as innocent
- Laments to create sympathy
- Still they never change their attitude of corruption
- They never care even their fellow officials caught in red handed
- Even women officials competing with male counterparts in corruption

HYDERBAD,NETIDHATHRI:

Offering bribe and accepting it both are crimes but officials never turn back foot in doing corrupt practices. All officials are not corrupt but some who have been indulging in corruption causing black remark for entire government ecosystem. There never appears fear in their faces when involving in corrupt practices. They are exhibiting utmost negligence in doing their duties and habituated to briberies in such a way that it became a part in part of their blood circulatory system. They prepare all exit routs if it happens for them to catch on corruption allegations. This is the main reason for their showing no fear while practicing corruption. Especially some officials fully habituated to corruption during previous government. Then BRS government under KCR gave freedom to officials in the name of 'friendly relations' with people. Some corrupt officials misused this freedom and began to accumulate properties by accepting briberies as sky only limit! For their fortune, the sky rocketed land rates turned like gold mine for them to earn without any discrimination. Especially the introduction of 'Dharini' became like highway for their illegal earnings. During that time large folk of barren lands transformed into cultivated one due Kaleswaram Project. There came transformation in large scale in irrigation system in Telangana, with Mission Kakatiya and other projects. We can say that it was the period of 'agricultural revolution' in the State. When large scale of lands transformed into cultivated with sufficient irrigation facilities, it became natural for raise of land costs. At one stage the land cost in Telangana reached such a peak level that comparatively the land rates in remaining country were being in less cost. The revolutionary changes brought by KCR in agriculture sector especially fixing the lands, introduction of Dharani gave them golden opportunity to earn whatever they like. Under Dharani the land transactions reached to highest level with the expansion of Hyderabad in four directions. Government also took the decision to raise the number of districts in the state. With this number of towns increased and the cost of lands also raised in corresponding manner. With the increase of districts caused the administration to outreach even to small villages. Ultimately land transactions in villages began to rise which led to increase of land costs even in villages. KCR government felt there was rampant corruption in registration department and in order to control it divided the work in between registration and revenue departments. Unfortunately this decision instead of reduce the corruption, it inflamed already vitiation situation. The adverse effect of work division, transformed the corruption like wild fire and officials began go exploit the people, for putting signatures and issuing passbooks like government involved activities. This caused corruption to reach to such a high level that never had been witnessed in previous period and for even small works also the demand for bribery gone up to lakhs of rupees. Looking at revenue officials' income, the employees of other departments also started bargaining for bribes from the people. There were large number of complaints came regarding the unprecedented corruption; no one in the government had shown interest in resolving the problem. Unfortunately when media tried to expose these unethical and demoralised earnings among government officials, they began to file cases against such publications.

Now Congress government came in the place of BRS. With the change of government, officials also changed their pattern of corruption. Now this tendency of demanding briberies spread all over the departments like, education, revenue, registration, medical and health, Municipal, Electricity and the behaviour of officials turned into arrogance causing the people to suffer. Officials are showing their indifference towards the people who visits the offices to solve their problems. For example in a Tahasildar office, large number of people used to sit outside the officer room, where such officer spends his time in telephonic conversations. Lot of time being wasted and the patience among the people put in test. If they ask attender to meet the official, the reply will come that, such official is busy with talking with his higher officers. How many days will they come to office in a week nobody knows the information? Those who fed up with their roaming around office, finally informs the officer through attender. Then they will get a prompt response about the work to be done. The officials also heed the instructions of political leaders, in this course they never hesitate to cause injustice to common people. Such officials are present in lower to higher levels. Those who caught can be treated as corrupt one and who takes care in all aspects in their fraudulent activities will continue as ethic followers. After advent of Congress Government the officials have showing their rage in their unethical collections in the form of bribes. Chief Minister Revanth Reddy already gave warning against corrupt practices. Unfortunately nobody is in a position to heed the words of Chief Minsiter. During KCR tenure ACB worked in some extent. Now it raised its speed which is not sufficient enough control the attitude of such officials. ACB has to increase its aggressiveness and make them to stand before the people for their guilty activities.

Every day the news coming about the corrupt officials who caught in red handed to ACB. Unfortunately these happenings are not causing the change in the attitude of other officials. They are in the confidence of managing systems easily to come out when caught indulging corrupt practices. ACB is like police department. Once they caught any official on fraudulent case, such cases are prolonging for years together in the name of inquiries which giving confidence among other corrupt officials. Finally those officials are coming out without any punishment due to the absence of proofs. It is said that, ACB officials confining themselves up to caught those officials. There are allegations that ACB officials are not showing any interest on such corrupt cases just after filing them. Those corrupt officials caught, rejoining their duties. How this is happening? There is no answer for this question. Apprehension by ACB is become like summer vacation for corrupt officials, because they are successfully regaining their posts through Courts and getting their salaries even without attending their duties. Collecting the bribes has become habit for officials. Every day they use to collect the amount in the form of bribes as per their target and returning home. A woman farmer being fed up with the attitude of Government officials hanged her 'Mangala Sutra' to the front door of the office. Even such doing also failed to bring change in the attitude of officials.

Once there prevailed a general opinion that, if women officials present corruption can be controlled up to some extent. Unfortunately today the women officials have been showing their 'skill' in taking bribery and competing with men officials. Why they are indulging such practices is still remain a puzzle. The only answer we get is 'money attracts everybody'! If media publishes about their corruption, such women officers never hesitate to send legal notices to such media organisation. In previous when media writes a news item all officials became themselves alert and used to make themselves correct. Now they are resorting to send legal notices to media people. Those officials indulging in fraudulent activities share such money with other fellow officers and becoming rich people by cooperating each other.

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



గురువారం 23-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 45 రూ॥ 6.00





# జననేత...విజేత!

- తొడగొట్టి బీఆర్‌ఎస్‌ను పడగొట్టి!
- ఖమ్మంను కాంగ్రెస్ మయం చేసి,
- ఎదురులేని నేతగా నిలిచి,
- పార్టీని పటిష్టపరిచి,
- ఖమ్మం కాంగ్రెస్‌కు కంచుకోట చేసి,
- కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపించి,
- బీఆర్‌ఎస్‌ను అసెంబ్లీ గేటు తాకకుండా చేసి,
- పార్లమెంటు ఎన్నికలలో తనదైన ముద్ర వేసి

- పాలనలో ప్రత్యేక చూపి, శాఖలను ప్రక్షాళన చేసి,
- అవినీతిని అంతం చేసే ప్రతిన బూని,
- ప్రజా పాలన జనానికి చేరువ చేసి,
- జనం మెచ్చే పాలనకు బాటలు వేసి,
- కాంగ్రెస్‌లో తనదైన ముద్ర వేసి,
- ఖమ్మం ప్రగతిని పరుగులు పెట్టిస్తూ,
- ప్రజల చేత కీర్తింపబడుతూ...
- ఆరు నెలల్లోనే అద్భుత పాలన సాగిస్తూ...
- ఖమ్మం రాజకీయాలను శాసిస్తూ...
- ఎదురులేని నేతగా, తిరుగులేని శక్తిగా...

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఒక్కడుగా అడుగు మొదలు పెట్టి లక్షలాది మందిని ప్రభావితం చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు. అది అందిరకీ సాధ్యమయ్యే పని అసలేకాదు. రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేయడం అన్నది మాటలుకాదు. లక్ష్యసాధన మీద అకుంఠితమైనదీక్ష వుండాలి. ప్రజా జీవితంలో వున్న వారికి మంది ఎక్కువ వుండాలి. నాయకుల జీవితాలు అద్దంలో ప్రతిబింబాల వంటివి. ప్రజలు చూసే కోణం లోనే కాదు, వారిని నమ్మే పద్దతిలో కూడా వైవిధ్యముంటుంది. దానికి అనుగుణం గా నడుచుకుంటూ నిలిచి,గెలవడం అంటే అందరి వల్లకాదు. పైగా తన ఒక్కడి
రాజకీ యం కోసమే ఎంత మంది నాయకులు ఆపసోపాల పడుతున్న ఈ రోజుల్లో తనతో పాటు ఎంతో మంది రాజకీయ జీవితాలను కూడా ముందుకు నడిపించడం అంటే ఎంతో ధైర్యం కావాలి. అందుకు బలమైన విశ్వాసం కావాలి. ప్రత్యర్ధి రాజకీయాలను అధిగమించగలిగే ఆత్మస్థైర్యం కావాలి. వారి మీద గెలిచేందు ఆత్మాభిమానం కలగాలి. అప్పుడే వేసే అడుగు, చూసే చూపు, చెప్పే మాటల్లో వాడి వేడి వుంటాయి. ప్రజలకు నమ్మకం కలిగిస్తాయి. ప్రత్యర్ధులకు ముచ్చెమటలు పట్టిస్తాయి. సరిగ్గా అలాంటి రాజకీయాలు చేసిన ఏకైక నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. ఎందుకంటే ఆయన ఎంచుకున్న లక్ష్యం చిన్నది కాదు. ఒక జిల్లా మొత్తం మరో రాజకీయ పార్టీని భూస్థాపితం చేస్తానని శఫధం చేసి, నెరవేర్చడం అన్నది చాలా గొప్ప విషయం. అందుకే ఖమ్మం జిల్లా రాజకీయాలు మంత్రి పొంగులేటి చుట్టూ పరిభ్రమిస్తున్నాయంటే అతి శయోక్తి కాదు. ఎప్పుడొచ్చామన్నది కాదు...బుల్లెట్ దిగిందా? లేదా? అని అదేదో సినిమాలో అన్నట్లు కాంగ్రెస్ పార్టీలో ఇంత అతి తక్కువ కాలంలో క్రియాశీలకం కావడంలో పొంగులేటి కృషి ఎంత వుందో అర్ధం చేసుకోవచ్చు. అందుకే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంటేనే ఒక పట్టుదలకు నిదర్శం. అందుకే పొంగులేటిని ఖమ్మమంతా జననేత అని కీర్తిస్తోంది. విజేతగా నిలిపింది.

## ఒక నాయకుడు తొడగొట్టి నిలబడం అంటే రాజకీయాల్లో చాలా అరుదైన సంఘటనలుగానే చెప్పాలి.

ఎందుకంటే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎంతో విలువైన పది సంవత్సరాల తన రాజకీయ జీవితాన్ని బిఆర్‌ఎస్‌కు అప్పగించి కోల్పోయారు. 2014లో వైసిపినుంచి ఎంపిగా గెలిచి, బిఆర్‌ఎస్‌లో చేరారు. తన రాజకీయ సేవలు అన్నీ బిఆర్‌ఎస్‌కు వశం చేశారు. తన సొంత నిధులతో ప్రజలకు ఎన్నో పనులు చేసి పెట్టారు. బిఆర్‌ఎస్‌కు ఎంతో పేరు తెచ్చిపెట్టారు. అనేక త్యాగాలు చేశారు. బిఆర్‌ఎస్‌కోసం ఎంతో శ్రమించారు. కాని ఆయన సేవలు వాడుకొని, పొంగులేటి రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని అనుకున్నారు. అందుకే ఊరిస్తూ, ఊరిస్తూ, ప్రత్యర్ధి శిబిరాన్ని ప్రోత్సహిస్తూ, పొంగులేటిని బలహీనం చేస్తూ వచ్చారు. పొంగులేటికి ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. ప్రతిసారి భవిష్యత్తు వుంటుందంటూ ఊకదంపుడు ముచ్చట్లు చెబుతూ, పొంగులేటిని రాజకీయ ఎదగకుండా చేయాలని చూశారు. కాని బిఆర్‌ఎస్ పెద్దలు ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచింది. నిస్వార్ధపూరితమైన మనస్తత్వం వున్న పొంగులేటిని మోసం చేయడం దైవం కూడా సహించలేకపోయింది. అందుకే బిఆర్‌ఎస్ 2023 ఎన్నికల్లో నిండా మునిగింది. పొంగులేటి రాజకీయ జీవితాన్ని చిదిమేయాలని చూసిన బిఆర్‌ఎస్ పార్టీ ఖమ్మంలో అడ్రస్ లేకుండాపోయింది. తెలంగాణలో అధికారం కోల్పోయింది. అందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన శపధానికి కూడా దేవతలు తదాస్తు అన్నారు. బిఆర్‌ఎస్‌కు 2023 ఎన్నికల్లో చుక్కలు చూపించేలా చేశారు. పొంగులేటి పవర్ ఏమిటో తెలిసేలా చేశారు. ఒక్కసారి కమిటైతే నా మాట నేనే వినను అనే టైపులో బిఆర్‌ఎస్‌ను వీడిని పొంగులేటిని మళ్లీ మలుపుకోవాలని చూశారు. కాని కాంగ్రెస్‌కు మాటిచ్చి, పార్టీకి ఖమ్మంలో ఊపు తెచ్చాడు. జోరు పెంచాడు. మెజార్టీ స్ధానాలు గెలిపించాడు. బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన నాడు శపధం చేశాడు. బిఆర్‌ఎస్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వని కొన్ని లక్షల మంది ప్రజలు ముందు ప్రకటించాడు. అన్నంత పనిచేశాడు. అందుకోసం కొన్ని నెలల పాటు ప్రజలను చైతన్యం చేయడానికి అహర్నిషలు కృషి చేశాడు.

## ఖమ్మం రాజకీయాల్లోనే ఎదురులేని నేతగా నిలిచాడు.

తిరుగులేని నేతగా ఆవిష్కరింపబడ్డాడు. ఇప్పుడు ఆయనకు ఎదురుగా రాజకీయం చేయాలంటే ఎంత పెద్ద నాయకులైనా సరే ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన పరిస్ధితి ఏర్పడేలా తన దైన ముద్రను వేసుకున్నాడు. తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యర్ధిపార్టీలైన బిఆర్‌ఎస్, బిజేపిలు పోటీ చేయమని ఎంత మంది నాయకులను ఒత్తిడి తెచ్చినా మా వల్ల కాదని పారిపోయారంటే అర్ధం చేసుకోవచ్చు. అంతే కాదు పోటీ చేసిన అభ్యర్ధులు కూడా నమ్‌కే వాస్తే అన్నట్లు పోటీ చేశారే తప్ప గెలుస్తామన్న ప్రచారాన్ని కూడా బలంగా చేసుకోలేకపోయారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కనిపించకుండానే కాలం గడిపారు. పార్లమెంటు ఎన్నికలు అనగానే తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు నాయకులు మాట్లాడుకున్న మొదటి స్ధానం ఖమ్మం. అందులో ఖమ్మంలో కాంగ్రెస్‌కు ఎదురుండదు. మొదటగా గెలుపు కోసం పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేని నియోజకవర్గం కూడా ఖమ్మమే అని చర్చించుకున్నారు. ఖమ్మంలో పార్టీ ఎవరిని నిలబెట్టినా, పొంగులేటి వున్నాడన్న ఒక్క మాటతో విజయం నల్లేరు మీద నడకే అవుతుందని అందరికీ తెలుసు. అందుకే ఖమ్మంలో పోటీ చేసేందుకు బిఆర్‌ఎస్, బిజేపిలలో ఎవరూ ముందుకు రాలేదు. బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపి. నామా నాగేశ్వరరావుకూడా నా వల్ల కాదని ఎంత బ్రతిమిలాడినా, కేసిఆర్ పట్టుబట్టి నిలబెట్టాడే గాని, గెలడానికి మాత్రం కాదని ఆయనకు కూడా తెలుసు. ఇలా జిల్లా రాజకీయాలను శాసించిన నాయకులు ఇటీవల కాలంలో ఎవరూ లేరు. ఒకప్పుడు కడప జిల్లా రాజకీయాలను వైఎస్ శాసిస్తాడని అందరూ చెప్పుకునేవారు. ఎందుకంటే అలా కడప జిల్లా రాజకీయాలను గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రజలకు నమ్మకమైన నాయకుడిగా ఎదిగారు. ఇప్పుడు సరిగ్గా పొంగులేటి కూడా అదే దారిలో నడుస్తున్నాడు. నమ్ముకున్న ప్రజల కోసం ఎంతో మేలు చేస్తుంటాడు. ఇప్పుడు మంత్రిగా ఖమ్మం జిల్లాను ప్రగతి పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నారు.

## పార్టీని ఇంకా పటిష్టపరిచే కార్యక్రమంలో వున్నారు.

ఖమ్మంను కాంగ్రెస్‌కు కంచుకోట చేసే పనిలో వున్నారు. అన్నట్లుగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తనతోపాటు గెలిపించుకొని, బిఆర్‌ఎస్‌ను ఖమ్మంలో నామ రూపాలు లేకుండా చేశారు. ఇదిలా వుంటే పాలనతో కూడా తనదైన ముద్ర చూపిస్తున్నారు. తన శాఖల్లో ఎక్కడా అవినీవి వాసనలు లేకుండా చూస్తున్నారు. ముఖ్యంగా రెవిన్యూ వ్యవస్ధలో అవినీతిని రూపు మాపేందుకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా అవినీతికి అలవాటు, ప్రజలను దోచుకుంటున్న వారు ఒక్కొక్కరూ పట్టుబడుతున్నారంటే పొంగులేటి మార్కు పాలన ఎలా వుంటుందో అర్ధం చేసుకోవచ్చు. ఇప్పటికే అధికారులు అవినీతి మరకలు అంటకుండా ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చేస్తున్నారు. అయితే మంత్రి పొంగులేటి ఇలా కొరఢా ఝులిపిస్తాడని తెలియక, ఇప్పటికీ అవినీతికి పాల్పడుతూ పట్టుబడుతున్నారు. ఈ మధ్య కాలంలోనే పదుల సంఖ్యలో అదికారుల పట్టుడడ్డారంటే తన శాఖల ప్రక్షాళన కోసం ఎంత మంత్రి ఎంత సీరియస్‌గా వున్నారో చేసుకోవచ్చు. భవిష్యత్తులో ప్రజలను వేదించేవారెవరైనా, లంచాలు తీసుకోవాలంటే భయపడేలా చేస్తున్నారు. తన మార్కు పాలన చూపిస్తున్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే లక్ష్యంతో మంత్రి పనిచేస్తున్నారు. ప్రజల మేలు కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలైనా సరే అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. తన శాఖల్లో అవినీతి వార్తలేని వ్యవస్ధ నిర్మాణం చేయాలనుకుంటున్నారు. లంచం అన్న మాట వినిపించకూడదని నిర్ణయం తీసుకున్నారు. ఇలా ఇతర మంత్రుకు కూడా ఆదర్శమౌతున్నారు. దటీజ్ పొంగులేటి అని కొన్ని తరాలు చెప్పుకునేలా రాజకీయాలు చేయాలనుకుంటున్నారు. .

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

గురువారం 23-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 45 రూ॥ 6.00



## కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

8 లో



## జిల్లా జోలికి వస్తే ఖబడ్దార్

### సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ దహనం

జనగామ చౌరస్తా,నేటిధాత్రి:
జనగామ జిల్లా పేరును మార్చొద్దని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జేఏసీ

10 లో

## బ్లాక్‌మెయిలర్ కావాలా..గోల్డ్ మెడలిస్ట్ కావాలా

# మీరే తేల్చుకోండి

- కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్ లో 56 క్రిమినల్ కేసులు..
- రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- గెలిచిన తర్వాత రైతు రుణమాఫీపై మొదటి సంతకం ఏమైంది.
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వేస్తే 50 వేల మెగా డీఎస్సీ అన్నారు ఎటు పోయింది.
- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్.
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కేటీఆర్..
- రాకేష్ రెడ్డి,తీన్మార్ మల్లన్న మధ్య తేడా చూడాలి.
- గతంలో నేను చేసిన అభివృద్ధి కనబడుతున్నది.
- నేను తెచ్చిన అభివృద్ధి నిధులు ఖర్చులు కావాలి.
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.
- సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు రవీందర్ రావు,
- భారీగా హాజరైన గ్రాడ్యుయేట్స్..

నర్సంపేట,నేటిధాత్రి :
బిట్స్ బిలానిలో గోల్డ్ మెడల్ సాధించి, అమెరికాలో మాస్టర్ పూర్తి చేసుకొని గూగుల్ లాంటి అగ్రగామి సంస్థలో ఉద్యోగిగా పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కావాలా లేక నిత్యం అబద్దాలు బూతు మాటలతో రాజకీయాలు చేస్తూ అందరిని బ్లాక్ మెయిల్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కావాలో గ్రాడ్యుయేట్ సభ్యులు ఒకసారి ఆలోచించి మీరే తేల్చుకోండి





అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు ఎద్దేవా చేశారు.

10 లో

# కల్లాల్లో పడిగాపులు

- వర్షాలు పడతాయని హెచ్చరికలు
- ధాన్యం కొనుగోళ్లలో కదలని అధికారులు
- సన్నాలకే బోనస్ అంటూ మెలిక పెట్టడం సరికాదు
- బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,నేటిధాత్రి:
తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందన్నారు. చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారని చెప్పారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని పేర్కొన్నారు.
ఒక వేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు.
చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు.



10 లో

## ధాన్యం కొనుగోళ్లలో ఎందుకీ తిరకాసు



10 లో

- తక్షణ కొనుగోళ్లతో రైతులకు ఊరట కల్పించాలి
- ఇస్తామన్న బోనస్ ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలి
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

## స్త్రీనిధిలో పాతుకు పోయిన రిటైర్డ్ ఉద్యోగులు

- అవకతవకల నేపథ్యంలో విచారణకు మంత్రి ఆదేశం
- కోడ్ ముగిసిన తరవాత చర్యలకు రంగం సిద్ధం

వరంగల్,నేటిధాత్రి:
తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించి స్త్రీనిధిలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు.
ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎ.జి.యం స్థాయి విశ్రాంత నాబార్డ్ అధికారి అయిన జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో బి.విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఏర్రమల్ల.రమేష్ లాంటి అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయారని



సమాచారం. రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్లకు ఏళ్లు కొనసాగుతుండటం ద్వారా సంస్థలో వున్న సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడటంతో పాటు వారి వేధింపుల వలన సుమారుగా 400 మంది ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవడం జరిగింది. ఇదే విషయమై పలుమార్లు పాత,కొత్త ప్రభుత్వానికి, మంత్రులకు, ముఖ్యమంత్రి ప్రజావాణిలో వరుసగా పిర్యాధులు

వెళ్లిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అంతే కాకుండా తమ హక్కుల గురించి ప్రశ్నించిన యస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారిపై అక్రమ బదిలీలు, ప్రమోషన్ల నిరాకరణ, వారి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, జీపీఎస్ ట్రాకింగ్ చేయడం, తప్పుడు ఫిర్యాదులు స్వీకరించి నిరాధార ఆరోపణలతో తప్పుడు వార్తలు వ్రాయించడం లాంటివి చేయడంతో వేధింపులు భరించలేక 6 గురు బాధిత ఉద్యోగులు జాతీయ రాష్ట్ర యస్సీ, ఎస్టీ, బిసి, మానవ హక్కుల కమిషన్ ,లేబర్ కమిషన్లను

10 లో

## మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

- అసాధ్యం అనుకున్నవన్నీ సుసాధ్యం చేశారు
- పివోకెను కలుపుకోవడానికి ప్లాన్ సిద్ధం
- రాజ్యసభ బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



10 లో



10 లో

## బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

- ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే
- ధాన్యం సేకరణకు కేంద్రం సిద్ధంగా ఉంది
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

ట్యాంక్ బండ్‌పై బీసీ జనసభ ఆందోళన

సెక్రటేరియట్‌ను ముట్టడిస్తాం

బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్



## 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

హైదరాబాద్,నేటిధాత్రి:
స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని బీసీ జనసభ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం

10 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
23-05-2024 గురువారం

## బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా చూడాలి



**దేస్క్, నేటిధాత్రి:**
సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీ బలరామ్ ను హైదరాబాద్ లో బుధవారం సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను వారు సీ అండ్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. సివిల్, పర్చస్ బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని, పర్చేస్, సెక్యూరిటీ టెండర్స్ లో స్టేట్, సెంట్రల్ లేబర్ లైసెన్స్ లేని వారిని నిరాకరించాలని, టెండర్ల ప్రక్రియలో రాజకీయ జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓదెల వైన్ షాప్ లో 1,70 వేలు ఎత్తుకెళ్లిన దొంగలు

♦రైతు డబ్బులను వదిలేసి వైన్ షాప్ డబ్బులను ఎత్తుకెళ్లిన వైనం





**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండల తాసిల్దార్ కార్యాలయానికి సమీపం లో ఉన్న మల్లికార్జున వైన్ షాపులో మంగళవారం రాత్రి దాదాపు రెండు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు వైన్ షాప్ కు వెనకాల ఉన్న దర్వాజా ద్వారా ప్రవేశించి అందులో కౌంటర్లో ఉన్న లక్ష డెబ్బై వేలు అపహరించారు అదేవిధంగా అదే రోజు ఒక రైతు తనకు ధాన్యం అమ్మిన డబ్బులు తన అకౌంట్ నుండి వైన్ షాప్ ఓనర్ అకౌంట్లకు లక్ష రూపాయలు ట్రాన్స్ఫర్ చేశారు షాపు మంగళవారం దాదాపు రెండు లక్షల 70 వేలు నడవడంతో రైతుకు ఇచ్చే లక్ష రూపాయలు తీసి ఒక కవర్లో పెట్టి ఉదయాన్నే రైతుకు ఇచ్చేందుకు పక్కకు పెట్టడంతో ఆ లక్ష రూపాయలు ముట్టకపోవడం విశేషం.. ఈ విషయం బుధవారం ఉదయాన్నే షాపు 10 గంటలకు ఓపెన్ చేసి చూడడంతో కౌంటర్లో వస్తువులు అన్ని చిందరవందరిగా ఉండడం చూసి చోరీ జరిగిందని అనుమానం వచ్చి చూడగా డబ్బులు లేకపోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు వైన్ షాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ దాదాపు మంగళవారం రాత్రి రెండు గంటల సమయంలో షాపు కు వెనకాల ఉన్న దర్వాజను గట్టిగా తోయడంతో దానికున్న బేడం ఓడిపోవడంతో అందులో నుండి ప్రవేశించాడని ఆ తలుపుకు అడ్డంగా చిన్న ఆల్ ఆల్ మర ఉంది దాన్ని పక్కకు తోసేసి లోపలికి ప్రవేశించి కౌంటర్ దగ్గరికి వచ్చి డబ్బులు దొంగిలించడం జరిగిందని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై అశోక్ రెడ్డి అన్నారు.

# సమిష్టి కృషితో ముందుకు సాగాలి !

**డేస్క్, నేటిధాత్రి:**
నికొత్తగా కొన్ని రాష్ట్రాల్లోనూ..కేంద్రంలోనూ కొత్త ప్రభుత్వాలు ఏర్పడబోతున్న తరుణంలో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలి. కొత్తగా ఏర్పడే కేంద్ర ప్రభుత్వం మూసపద్ధతిలో కాకుండా దేశం పురోగమించే శగా ప్రణాళికలతో ముందుకు సాగా. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అధికా జనాభా, జివెస్టీ వంటి సమస్యలను ప్రధానంగా తలకెత్తుకోవా. ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. కొత్త ప్రధాని రాష్ట్రాల సిఎంలను విశ్వాసంలోకి తీసుకుని ముందుకు సాగా. కలిసి పని చేయాలన్న సంకల్పాన్ని ప్రకటించా. తమ పార్టీ అధికారంలో లేదన్న కారణాలతో రాష్ట్రాలను చిన్నతనం చేయరాదు. ఇలా చేయడం అన్న ప్రజలను అవమానించడమే అవుతుం. అలాగే దేశంలోను, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న జాతీయ,ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ పాటించా ల్సిన అవసరం ఉం. దేశాన్ని రాష్ట్రాలను ఆర్థికంగా బలోపేతం చేయడం మరచి ప్రజలకు ఉన్న డబ్బులకు తోడు లక్షల కోట్లలో అప్పులు చేసి పందేరం చేయడం, ఖాతాల్లో నగదు బలీ చేయడం ఆగిపోవాలి. రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు.. ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగా. రాజకీయాల్లో ఏ పార్టీ అయినా హుందాగా ఉండా. రాజకీయాల్లో వ్యక్తిగత విద్వేషాలకు తావు ఉంరాదు. గుబండగా మారిన పథకాలను ఎప్పటికైనా సమీక్షించి అందుకు తగు నిర్ణయం తీసుకోవాలి. నితరంత రాయంగా డబ్బుల పందేరం లేదా పథకాలో డబ్బులు పంచడంతో ఓట్లు పొందాలన్న ఎత్తుగడలను ఇక ఎంతమాత్రం కొనసాగించరాదు. ఈ డబ్బుల పందేరాన్ని అభివృద్ధిగా చూపి ప్రచారం చేసుకోవడం కూడా సరికాదు. ఆలగే కులగణన అన్నది కులాల కుంపట్లు రగిలించడం ఖాయం. కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా గణన జరగా. కులరహిత సమాజాం కోసం పాటుపడాల్సిన పాలకులు, రాజకీయ నేతలు కులాల కుంపట్లను ఇంకా ప్రోత్సహిస్తున్నారు. రాజకీయాలు మొత్తం కులాల చుట్టే తిరుగుతున్నాయి. ఇందుకోసం కులాల వారీగా పథకాలు ప్రకటిస్తున్నాయి. అయితే నగదు బలీలు, లేదా ఇతర తాయిలాలు ప్రకటించడం దారుణం కాక మరోటి కాదు. రాజకీయ పార్టీలన్నీ ఈ సార్వత్రిక బిసిల ఎజెండా అంటూ వల్లె వేసాయి. ఏ కులం అయినా జాబితాలో మరచిపోయామా అని దివిటీ పెట్టి వెతుకుతున్నాయి. జగన్ కూడా సంక్షేమం, అభివృద్ధిని జోడించి డబ్బులను నేరుగా ఖాతాల్లో జమ చేయడమే అన్న విశ్లేషన ఇచ్చారు. అదే పనిగా పందేరం పథకాలకు పెద్దపీట వేస్తూ వచ్చారు. డబ్బులు పంచడమే అభివృద్ధి అన్న నినాదం ఎత్తుకున్నారు. ఇ ఎంతమాత్రం సరికాదు. ఈ విషయంలో ఇకనైనా తీరు మారా. ఎపిలోఎవరు అధికారం చేపట్టినా ఈ డబ్బుల పందేరంపై ఆంక్షలు విధించాల్సిందే.నిమౌళిక సదుపాయాలు క్పంచడం, సౌకర్యాలు కల్పించడం, ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచడం ముఖ్యం కావా. అభివృద్ధి నమూనా మారకుంటే రాష్ట్రం అధోగతి పాలుకకాక తప్పదు. ఈ విషయాలను గుర్తించి ప్రాంతీయ పార్టీలు పాలన సాగించాలి. అలాగే ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల సౌకర్యాలను, అవసరాలను గుర్తించి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. అప్పుల భారం పెరుగుతున్న క్రమంలో ఉచితపథకాలను తగ్గించుకోవడం ద్వారా ప్రజలపై భారం పడకుండా చూడా. తాగు,సాగునీటితో పాటు, విద్యుత్, రోడ్డు వసతులను సంపూర్ణంగా అభివృద్ధి చేయా. విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు పెంచి వసతులను మెరుగు పరచాలి. నిరుద్యోగ సమస్య మొత్తంగా పరిష్కరించకున్నా ఉపాధి అవకాశాలను పెంచాలి. అలాగే కేంద్ర రాష్ట్ర సంబంధాలు వేరు..రాజకీయ నిపోరాటాలు వేరని గుర్తించాలి. రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలను ఎప్పుడూ నిలదీయడంలోనూ వెనకడుగు వేయరాదు. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. కేంద్రం కూడా పెద్దతరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుం. ఇదే సందర్భంలో తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఫెడరల్ వ్యవస్థలో సిఎంలు ప్రధానిని ,కేంద్ర మంత్రులను, కేంద్ర అధికారులను కలవడం సర్వసాధారణం. ఇదే సందర్భంలో కేంద్ర రాష్ట్రాల మధ్య పన్నుల విధానంలో పారదర్శకత ఉండా. జివెస్టీ విషయంలో ప్రధానంగా చర్చించా. ఏయే రంగాలు కదులేవుతున్నదీ చర్చించాలి. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందగలదన్న విశ్వాసంతో కేంద్రం ముందుకు సాగా. అవినీతి విషయంలో కూడా ఎవరు చేసినా చట్టబద్ధంగా శిక్షకు గురి కావాల్సిందే. ఇందులో బెదిరింపు రాజకీయాలకు తావుండరాదు. ఇకపోతే పలు పెండింగ్ ప్రాజెక్టులు, జివెస్టీ నిధుల విడుదలకు సంబంధించి కేంద్రంతో సమస్యలు ఉండనే ఉన్నాయి. ఇవన్నీ కూడా పరిష్కరించుకోవడం సిఎంల కర్తవ్యం. ఇవన్నీ కూడా పాలనలో భాగం కావా. ఓ వైపు రాష్ట్రాల అభవృద్ధికి కేంద్రం సహకరిస్తూనే..దేశం పురోగమించేలా చేయూతను ఇవ్వాలి. సమిష్టి కృషికి ఈ కొత్త ప్రభుత్వం ఆదర్శం కావాల్సి ఉంది

## అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చిట్యాల, నేటిదాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని పాశు గడ్డ తండా లక్ష్యం పురం తండా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం రోజున ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీలానే ఇంత తొందరగా పనులు పూర్తి చేయాలని నాణ్యతతో కూడిన పనులు చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 60%సబ్సిడీతో జీలుగ విత్తనాలు

♦మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ



**కాటారం, నేటిధాత్రి:**
కాటారం మండల రైతులకు 60% సబ్సిడిపై జీలుగ విత్తనాలు పంపిణి చేయడానికి, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కాటారం వద్ద బస్తాలు అందుబాటులో ఉంచడం జరిగిందని కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బస్తా పూర్తి ధర రూ. 2,790/-, సబ్సిడిపై రైతు చెల్లించ వలసిన ధర రూ. 1,116/అని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్, పట్టా పాస్ బుక్ తో రైతు వేదిక వద్ద ఏఇఓ తో పర్మిట్ నెంబర్ తీసుకోని, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కార్యాలయం లో బస్తాలు తీసుకోవాలని తెలిపారు. జీలుగ విత్తనాలు వాడి భూసారం పెంచుకొవచ్చుని, రసాయన ఎరువుల ఖర్చును తగ్గించవచ్చాన్నారు. అదేవిధంగా యాసంగి లో వరి వేసిన రైతులు, పంట కోత అనంతరం మిగిలిన వరి కొయ్యలను నేలలోనే ఖచ్చితంగా కలియదున్ని భూసారం పెంచుకోవాలన్నారు. కలియదున్నిన తరువాత త్వరగా కుళ్ళడానికి 3 బస్తాలు సింగిల్ సూపర్ పాస్పెట్ వాడాలని అన్నారు. అలాకాకుండా వరి కొయ్యలు కాల్సితే భూములు చౌడుగా మారుతాయని, కావున ఏ ఒక్క రైతు కూడా వరి కొయ్యలు కాల్చకూడదని సూచించారు.

## మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాక్యాలు సరికావు

♦రైతుల కష్టాన్ని దోచుకున్నది మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి:కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు



**కాటారం, నేటిధాత్రి:**
మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు సరికావని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాటారు మండలం ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సింగిల్ విండో చైర్మన్ పదవి కాల సమయంలో తాలు పేరుతో రైతులు పండించిన ధాన్యంలో కటింగ్ చేసి రైతుల కష్టాన్ని దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు. అధికారం పోవడంతో రైతులపై నారాయణరెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ, రైతును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నారాయణ రెడ్డి సొసైటీ చైర్మన్ గా ఉన్న సమయం లో రైతులను అనేక అంశాలో ఇబ్బందులకు గురిచేశారని సరైన సమయం లో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం తో రైతులు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేసి వరధాన్యానికి నిప్పుపెట్టి నిరసన చేసిన విషయాన్నీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన 5 రోజులలో రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నారని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల పక్షాన నిలిచి ఆదుకుంటాంమని తెలిపారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలిపారు . ఈ కార్యక్రమంలో చీర్ల తిరుపతిరెడ్డి, భూపెల్లి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, మాజీ ఎంపిటిసి కుమ్మరి అశోక్ లు పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయండి

♦బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగం గా మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి జిల్లా కేంద్రానికి రానున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు తెలిపారు. బుధవారం మొగుళ్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొగుళ్ళపల్లి మండలంలోని పట్టభద్రుల ఓటర్లు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జోరుక సదయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చిలుక మారి శ్రీనివాస్ ముదుపు రవీందర్, బొల్లేని రవీందర్ రావు లాడె రాజు, దేవునూరి కుమార్ జగను బాపురావు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా నవబు పేట మండలంలోని కొల్లూరు గ్రామ సమీపంలో బుధవారం రోజు సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీ కొట్టడంతో పలువురుకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గాయపడిన వారిని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.%ూ 12 ఖదీ% 2399 గల లారీ రంగయ్య బావి తండా కు చెందిన చందు నాయక్. గా గుర్తించారు. ఈ ఘటన గురించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.







## పచ్చి రొట్ట ఎరువులు సాగు వల్లన రైతుకు ఎంతో మేలు

♦మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ

**నిజాంపేట, నేటిదాత్రి:**
రైతులు పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసుకుంటే నేల బౌతిక స్థితి మెరుగుపడి గుల్లగా మారుతుందని నిజాంపేట్ మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు. ఈ రోజు నిజాంపేట్ మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నందు పచ్చి రొట్ట ఎరువుల పంపినిని ప్రారంబించారు. రైతులకు పచ్చి రొట్ట ఎరువులు 60% సబ్సిడీ పై నిజాంపేట్ మండలంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం , డి సి ఎం ఎస్ లోఅందు బాటులో ఉన్నాయని రైతులు పచ్చిరొట్ట వేయడం వల్ల ఎకరానీకి 10 టన్నుల పచ్చి రొట్ట ఏరువు లబిస్తుంది .60 కిలోల నత్రజని , 15 కేజీల భాస్వరం , 50 కేజీల పొటాష్ భూమిలో కలుస్తు ందన్నారు. పచ్చి రొట్ట ఎరువులు వేసుకోవడం వల్ల నేల బౌతిక స్థితి మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుందని ,నెలలో సేంద్రీయ పదార్థం పెరగడంవల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది, జీవ రసాయనిక



చర్యల వల్ల నేల సారం పెరగడమే కాక , నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొని ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుంటుందని చెప్పారు . భూమిలో రసాయన ఎరువులు వేసినపుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగ పడతాయన్నారు . కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చుని , చౌడు భూముల పునరుద్దరణకు ఉపయోగపడుతుందన్నారు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, కావేరి మరియూ రైతులు పాల్గొన్నారు .

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
23-05-2024 గురువారం

## డాక్టరేట్ సాధించిన నాగూర్ల సంజీవ్

### దేశరాజుపల్లి గ్రామస్థుల అభినందనలు

**నేటిధాత్రి కమలాపూర్ (హన్మకొండ) :**
హన్మకొండ జిల్లా కమలా పూర్ మండలం దేశరాజు పల్లి గ్రామానికి చెందిన నాగుర్ల సంజీవ్ కామర్స్ విభాగం లో పిహెడ్ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించాడు.కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటి కొండ రమేష్ సంజీవ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు.గ్రామీణ ప్రాంతంలో ఒక బీద కుటుంబంలో జన్మించి,గత 25 సంవత్సరాల పాటు ప్రైవేటు అధ్యాపకుడిగా వుంటూ పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల గ్రామస్తులు,కుటుంబ సభ్యులు సంజీవ్ ను అభినందించి,హర్షం వ్యక్తం చేసారు.



# తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
పరకాల నియోజకవర్గం దామెర మరియు నడికుడ మండలాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం పరకాల గౌరవ శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ గారు మరియు తెలంగాణ రాష్ట్ర కుడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే బిక్షపతి గారు మరియు హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారు పాల్గొన్న రామకృష్ణ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గారిని గెలిపించే దిశగా అందరు అడుగులు వేయాలని ప్రతి ఒక్క చదువుకున్న వారికి ఉద్యోగస్తులకు ప్రతి ఒక్కరికి తీన్మార్ మల్లన్న గురించి చెబుతూ ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రతి సమస్యలపై తనకు అవగాహన ఉందని మంచి చెడు తెలిసిన వ్యక్తిగా ఒక ప్రశ్నించే గొంతుకై మన పక్షాన మాట్లాడేందుకు ఒక ధైర్యంగా ఉండే వ్యక్తి మన వెంట ఉన్నాడని నిరంతరం ప్రజల కొరకే పరితపించే వ్యక్తి తీన్మార్ మల్లన్న మన సమస్యల్ని ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి వారితో ఆ సమస్యలను పరిష్కరింప చేసే వ్యక్తి తీన్మార్ మల్లన్న అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే మనకు అందుబాటులో ఉంటూ మన పనులు చేసి పెట్టే వ్యక్తిగా మనలో ఒకడిగా తీన్మార్ మల్లన్న ఉంటారని చెప్పుకొచ్చారు తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ తనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా నేను ప్రజల మనిషిని నాపై ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకొని కేసులో సైతం లెక్కచేయకుండా తన ఫ్యామిలీకి దూరంలో జరిగిన జీవితాన్ని కూడా మనం చూసిన ఒక ప్రశ్నించే గొంతుకకు గత ప్రభుత్వం చేసిన శిక్షలు కూడా మీరు చూశారు తన ఆఫీసుకు వెళ్లి ఆఫీసులో భయ ప్రాంతం గురి చేశారు తన ఇంటికి వెళ్లి ఇంట్లో కూడా భయభ్రాంతులకు గురి చేశారు అయినా వనకాకుండా జనగకుండా ముందర వేస్తూ మన కొరకు ప్రశ్నిస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలి ఒక గొంతుకను నిలబెట్టుకోవాలి బిజెపి బి ఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో ఈ పార్టీలూ ఉండకూడదని మన కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉండాలని రామకృష్ణ గారు చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు మార్క విజయ్ గౌడ్ రమేష్ దాబ్బేటా మండల అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి దేవేందర్ రావుల బ్లాక్ ప్రెసిడెంట్ చిన్ని శ్రీనివాస్ శ్రీధర్ పోలేపాక శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవింద్ ప్రేమ్ సాంబయ్య జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ ఈర మహేందర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోవింద్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న కేటీఆర్..

### ఆక్సిడెంట్‌కు గురైన వ్యక్తిని తన ఎస్కార్ట్ కారులో ఎంజీఎం ఆస్పత్రికి తరలించిన కేటీఆర్



**వరంగల్, నేటిధాత్రి :**
వరంగల్ లేబర్ కాలనీ వద్ద అంజయ్య (55) అనే వ్యక్తి ఆక్సిడెంట్‌కు గురై రోడ్డుపై కిందపడి ఉన్నాడు.. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచార నిమిత్తం అటుగా వెళ్తున్న కేటీఆర్ అతన్ని చూసి తన కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ కారులో అత్యవసర చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించాడు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : సోదా రామకృష్ణ

### ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న : కొయ్యడ శ్రీనివాస్

**పరకాల, నేటిధాత్రి :**
ప్రజల అభిమానం గెలిచిన వ్యక్తి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిపించాలని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోద అనిత రామకృష్ణ న్యాయవాదులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పరకాల కోర్టు ఆవరణలో న్యాయవాదులను మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)అభ్యర్థిత్వాన్ని బలపరిచి అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు సోదరామకృష్ణ మాట్లాడుతూ తన క్యూ న్యూస్ ఛానల్ ద్వారా ప్రజల గొంతెత్తి పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత యమే లక్ష్యంగా పనిచేసే లక్షలాది ప్రజల గుండెల్లో కొలువై తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా



గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు.పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఒక విప్లవ కెరటం అని ఎగసిపడే అగ్నిజ్వాల ఉద్యమకారుడని అంతేగాక పీడిత ప్రజల పక్షాన గర్జించే సింహం అంటూ తన గొంతు ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజలకు అండగా నిలబడే వ్యక్తిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశ్వరరావు,ఎండి రంజాన్ అలీ,న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి,లక్కం శంకర్,షాబిర్, వెంకటరమణ,రాజేందర్,రాజు, రాజేందర్,రమేష్,సురేష్,వేణు యాదవ్,సూర్యం,రమేష్,రఫీ, ప్రవీణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగాశ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణోత్సవం

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో బుధవారం తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ మత్స్యగిరి స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించినారు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి దంపతులు తమ ఇంటి నుంచి పట్టు వస్త్రాలను తలంబ్రాలను మంగళ వాయిద్యాల మధ్య తీసుకువచ్చి స్వామివారికి సమర్పించినారు వేదమంత్రాల మధ్య దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి యాగ్నికులు వీరవెల్లి వేణుగోపాల చారి స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించినారు అంతకు ముందు శ్రీ మత్స్యగిరి స్వామి వారికి



జిన్నా కృపాకర్ రెడ్డి రేఖా దంపతులు దంపతులు రథము నూతనంగా నిర్మించి పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవాలయానికి అప్పగించినారు కళ్యాణ అనంతరం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు కళ్యాణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్రేనారెడ్డి కృపాకర్ రెడ్డి అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి గన్ను వేణుగోపాల్ కంబత్తుల ప్రకాష్ పన్నాటి ప్రకాష్ మామిడి రాజు దిడ్డి ప్రభాకర్ గొల్లపల్లి సదానందం రామ్ గోపాల్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



**చెన్నూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని సుద్దాల, కంచనపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసు నమోదు చేయాలని ఆ పార్టీ నాయకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసు నమోదు చేయకుండా అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బాధితులకు తగిన న్యాయం చేసి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

## ఆఫీసర్స్ క్లబ్ సభ్యులతో సమావేశమైన కొండేటి శ్రీధర్

**డెస్క్, నేటిధాత్రి :**
వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఈరోజు సుబేదారిలోని ఆఫీసర్స్ క్లబ్లో క్లబ్ సభ్యులతో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్, కామారెడ్డి శాసనసభ్యులు వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ శ్రీ కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి, హాజరై క్లబ్ సభ్యులతో అల్పాహారం చేసి పట్టబద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం మద్దతు కోరుతూ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.
ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పొన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మార్తినేని ధర్మారావు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్, వరంగల్



ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఘంటా రవికుమార్, రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ వన్నాల వెంకటరమణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బడుగు బలహీన నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యం

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**జనగామ జిల్లా, నేటిధాత్రి :**
జనగామ జిల్లా దేవరుప్పుల మండలం చౌడూర్ గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజుగారి తల్లిగారికి పక్షవాతం వచ్చి మంచానికి పరిమితమయ్యారని తెలుసుకుని దేవరుప్పుల మండలం జడ్పిటిసి శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం మరియు హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పరామర్శించడం జరిగింది అనంతరం ప్రీతం అన్నగారు రామకృష్ణకి ఆ అమ్మని తిరిగి నడిపించే బాధ్యత మీరు తీసుకోవాలని రామకృష్ణకి చెప్పగానే రామకృష్ణ ఆ అమ్మ నడిచే విధంగా నేను చేస్తానని ఆ అమ్మకి పైసా ఖర్చు లేకుండా మన హాస్పిటల్‌లో నేను ఉచిత చికిత్స చేస్తానని చెప్పారు రామకృష్ణ వారి కొడుకుకు వెంటనే మీరు మన హాస్పిటల్‌కి తీసుకురమ్మని చెప్పడం జరిగింది ట్రీట్మెంట్ చేసి నడిపించి ఆ అమ్మని మీ ఇంటికి తీసుకొస్తానని రామకృష్ణ మాటిచ్చారు దళిత నిరుపేద కుటుంబం పెద్ద



ఆసుపత్రికి వెళ్లలేక డబ్బులు లేక ట్రీట్మెంట్ చేయించుకోలేని ప్రజలకు నేనున్నా అంటూ ప్రతి పేద ప్రజలకు తన హాస్పిటల్‌లో ఉచిత వైద్యం చేస్తానని రామకృష్ణ చెప్పారు. ప్రీతం అన్నగారు రామకృష్ణ ఉన్నారు నేను ఉన్నాను అంటూ కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్ పొన్నం మహేష్ గౌడ్ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఈర మహేందర్ గారు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకోవాలి



**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ మరియు బిజెపి పార్టీ కలిసి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తూ అనుచిత వాక్యాలు చేసినటువంటి బీఆర్ఎస్ నాయకులకు బిజెపి నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున వాళ్లకు ఇవే మా సవాళ్లు ఖబడ్దార్ మీరు చేసినటువంటి అనుచిత వాక్యాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతులకు న్యాయం చేసే పార్టీ 75% వడ్లు రాష్ట్ర ప్రభుత్వం కొనడం జరిగినది తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించినది దొడ్డు బియ్యం 90 శాతం ఉన్న ప్రతి ఒక్క పేద ప్రజలు సన్న బియ్యం తినాలని ఆలోచన తోటి రైతులను ఉత్తేజిస్తూ 500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిని రైతులు కూడా గమనిస్తూ గత పది ఏళ్ల కెసిఆర్ పాలనలో రైతుకు అన్యాయం తప్ప న్యాయం జరగలేదు. వాళ్లు ప్రభుత్వాన్ని కోల్పోవడం వల్ల మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా ఈసీ వాళ్లకు సపోర్ట్ చేయకుండా ఇలాంటి ధర్నాలు చేయొద్దని వాళ్లను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండల్ నాయకులు మండల అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డిసిసి మెంబర్ రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, యువజన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆసంపల్లి శివకుమార్ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నేటిధాత్రి చెప్పిందే నిజమైంది..

- నేటిధాత్రి కథనానికి స్పందన..
- చేతిపంపును బయటకు తీయించిన అధికారులు.
- ప్రజలకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటాం..
- ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం.
- ఎంపీడీఓ జి. లలిత




**ముత్తారం, నేటిధాత్రి :**
ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ప్రజల కోసం వేసిన చేతి పంపు కబ్జాకు గురికాగా నేటిధాత్రి నిజాలను బయటపెట్టింది.ఐనప్పటికీ కబ్జాదారులు నేటిధాత్రి ప్రతినిదిపై బెదిరింపులకు పాల్పడ్డారు.కథనానికి మండల అభివృద్ధి ఉన్నతాధికారులు స్పందించారు.నేటిధాత్రి దినపత్రిక ప్రచురించిన వార్త కథనం నిజం అని ఆక్రమణకు గురైన చేతిపంపు ఆనవాళ్లను గుర్తించి నేటిధాత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మండల అభివృద్ధి అధికారిని జి లలిత స్పందించి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణ కు తెలుపగా గ్రామ పంచాయతీ సిబ్బందితో దగ్గర ఉండి మట్టి తీయించి లోపల ఉన్న చేతి పంపును తీయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి లలిత మాట్లాడుతూ ప్రభుత్వ చేతిపంపు కావున ఎవరికీ వారు స్వంత నిర్ణయాలు తీసుకోని ఎవరికీ కనబడకుండా కబ్జా చేసి వాడుకోవడం సరైందికాదన్నారు.పిర్యాదు చేసిన వారిపై విచక్షణారహితంగా తిట్టడం, వార్త రాసిన విలేకరిని తిట్టడం నేరమని తెలిపారు.అక్రమంగా ప్రభుత్వ చేతిపంపు ద్వంసం చేసి స్వంతానికి వాడుకున్నందుకు గాను ఫైన్ వేస్తామని తెలిపారు. మరోసారి ఏ గ్రామంలోనైన ఇలాంటి చర్యలుకు పాల్పడినట్టు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. ఆక్రమణకు గురైన చేతిపంపు అతి త్వరలోనే ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ లలిత, స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నేటిధాత్రి ఎప్పుడు ముందుంటుందని భావిస్తు ధన్యవాదాలు తెలిపారు.







## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత



**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని రసూల్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. కవిత బుధవారం రోజున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో వయసుతో సమానంగా కావాల్సిన అవసరమైన ఎదుగుదలని బరువు మరియు ఎత్తు కొలతలను చూసి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. పిల్లలు చేసిన ప్రీ స్కూల్ కార్యక్రమాలను పరిశీలించి అవసరమైనటువంటి సూచనలను తెలియజేయడం జరిగింది. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాటించవలసిన ఆహార నియమాల గురించి, వడదెబ్బ నుంచి రక్షించుకోవాల్సినటువంటి నియమాలను గురించి, అలాగే కావాల్సినటువంటి పోషక విలువలతో కూడిన ఆరోగ్య పౌష్టికాహారం గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. అలాగే అంగన్వాడి టీచర్లకు ఆయాలకు బాలింతల పట్ల, పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ .కవిత, అంగన్వాడి టీచర్లు, బాలింతలు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో విషాదం



**భద్రాది జిల్లా, నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయి గూడెంలో ఈరోజు విషాదం చోటు చేసుకుంది. కార్ డోర్స్ ఆటోమేటిక్‌గా లాక్ కావడంతో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి మృతిచెందింది. మడకం సాయి, లిఖిత దంపతుల కుమార్తె కల్పిష... ఇంటి ఆవరణలో ఆడుకుంటూ... కారులోకి ఎక్కింది. కాసేపటికి కారు డోర్స్ ఆటోమేటిక్‌గా లాక్ కావడంతో అందులోనే చిన్నారి కల్పిష ఉండి పోయింది. చిన్నారి కనిపించడం లేదని వెతుకుతున్న తల్లిదండ్రులు కారులో పడి ఉన్న చిన్నారిని చూసి అద్దాలు పగల గొట్టారు. చిన్నారిని బయటకు తీసుకురాగా అప్పటికే చనిపోయింది. చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కుక్కల బారినుండి జింకను కాపాడిన యువకుడు

### జింకను ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన కొండ సాగర్

**నేటిధాత్రి. మలహార్ రావు :**
మండలంలోని వల్లెంకుంట గ్రామ పరిధిలో అడవిలో నుంచి ఉదయం సుమారు 7గంటల ప్రాంతంలో జింక వచ్చింది. వచ్చిన జింకను వీధి కుక్కలు వేంబడించగా దానిని గమనించిన హమాలి సభ్యులు అక్కడే సెంటర్ పనినిర్వహిస్తున్న సమయంలో కొండ సాగర్ సెంటర్ ఇన్చార్జి సహకారంతో అందరు కలిసి కుక్కల నుండి జింకను కాపాడి%శ్రీ% మాజీ సర్పంచ్ శనిగరం రమేష్ కు ఇంటిమెట్ చేయగా సర్పంచ్ ఫరెస్ట్ రేంజర్ అధికారులకు ఫోన్ చేయగా అక్కడికి ఫారెస్ట్ అధికారులు చేరుకొని జింకను స్వాధీనం చేసుకోవడం జరిగినది.



ఇట్టి విషయంలో ఫారెస్ట్ అధికారిలు గ్రామస్తులను, యువకుడు కొండ సాగర్ ను అభినందించడం జరిగినది.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జయంతి ఉత్సవాలు ప్రారంభం

**వనపర్తి నేటిదాత్రి :**
వనపర్తి పట్టణంలో శంకర్ గంజిలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జయంతి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రారంభం అయ్యాయని గురువారం నాడు ఉదయం 10.50 కి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం మధ్యాహ్నం అన్నదానం సాయంత్రం స్వామి వారి ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ నిర్వహి నిర్వాహకులు న్యాయవాది ధార వెంకటేష్ దాచ లక్ష్మీనారాయణ దాచ శివకుమార్ లగిశెట్టి శ్రీకాంత్ నూకల విజయ్. క్రాంతి ట్రాన్స్ పోర్టు ఈపూరి



వెంకటేష్ నూకల నాగరాజ్ చిట్యాల నరసింహ ఆలయ పురోహితులు వెంకటేశ్వర శర్మ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో జరిగే స్వామి వారి పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని తీర్థ ప్రసాదం అన్న ప్రసాదం స్వీకరించాలని వారు కోరారు

## ఆర్కేపి యువత జనం కోసం స్వచ్ఛంద చేయూత

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని కనకదుర్గ కాలనీకి చెందిన అవునూరి వెంకటి అనే నిరుపేద వ్యక్తి ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి పడడంతో వెంటనే అతనిని వరంగల్ లోని యం.జి.యం ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి రెండు పక్కటెముకలు , వెన్నెముక విరిగిందని మూడు నెలలు కదలకుండా బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. వెంకటిది చాలా నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి, ఉండేందుకు సరైన ఇల్లు కూడా లేదు..ఈ విషయాన్ని ఆర్కేపీ యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థకు స్థానికులు మీడియా ప్రతినిధులు తెలపడంతో యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ సోషల్ మీడియా ద్వారా 5000



రూపాయల విరాళాలు సేకరించి ఆ డబ్బులతో 50%ఎన్ర%ల బియ్యం, నిత్యావసర సరకులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ గాండ్ల సమ్మన్న కోక్కుల సతీష్ ల చేతుల మీదుగా ఆ కటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో యువత ప్రధాన కార్యదర్శి జంగపల్లి మల్లయ్య సలహదారు బింగి శివకిరణ్, యువ నాయకులు సంగ రవి యాదవ్,గోనె రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

### వరి కొయ్యలను కాల్చకూడదు : మండల రైతులకు ఏ.ఓ .సూచన.

**మహా ముత్తారం, నేటిధాత్రి :**
జీలుగా విత్తనాలు వాడి భూసారం పెంచుకోవాలని మహా ముత్తారం మండల రైతులకు ఏ.ఓ తెలియజేశారు. మహముత్తారం మండల రైతులకు 60 శాతం సబ్సిడీపై జీలు గ విత్తనాలు పంపిణీ చేయడానికి పిఎసిఎస్ మహా ముత్తారంవద్ద బస్తాలు అందు బాటలో ఉంచడం జరిగింది తెలియజేశారు. 30 కిలోల బస్తా పూర్తి ధర 2.790 రూపాయలు ఉంటుంది కానీ సబ్సిడీ పై రైతు చెల్లించవలసిన ధర 1. 116 మాత్రమేనని తెలియజేశారు .ఇట్టి విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ మరియు పట్టా పాస్ బుక్ తో రైతు వేదిక వద్ద ఏఈఓ తో పర్మిట్ నెంబర్ తీసుకొని పిఎసిఎస్ మహాముత్తారం కార్యాలయంలో బస్తాలు తీసుకోగలరు .అదేవిధంగా జి లుగా విత్తనాలు వాడడం వలన భూసారం పెరుగుతుందని రసాయన ఎరువుల ఖర్చు తగ్గించవచ్చునని మరియు మంచి దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు .అదేవిధంగా యాసాంగిలో వరివేసిన రైతులు పంట కోత అనంతరం మిగిలిన వరి కొయ్యలను నేలలోనే కచ్చితంగా కలియ దున్ని భూసారం పెంచుకోవాలని తెలియజేశారు కలియ దున్నిన తర్వాత త్వరగా కుల్లడానికి మూడు బస్తాల సింగిల్ సూపర్ పాస్పెట్ వాడాలని తెలియజేశారు అలా కాకుండా వరి కోయ్యలను కాల్చితే



భూములు చెడుగా మారతాయని తెలియజేశారుకావున ఏ ఒక్క రైతు కూడా వరి కొయ్యలనుకాల్చకూడదని రైతులకుసూచించారు.

## నవధాన్యాల సాగుతో భూమికి ఎంతో మేలు

**ముత్తారం, నేటిధాత్రి :**
నవధాన్యాలను సాగు చేయడం ద్వారా జీవవైవిద్యం పెరిగి భూమికి ఎంతో మేలు జరుగుతుందని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ కేశవాపూర్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ క్షేత్ర పరిశీలకులు చెల్కల యుగేందర్,రాజశేఖర్ లు తెలిపారు.బుధవారం ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో బిసిఐ క్షేత్ర పరిశీలకులు మాట్లాడుతూ నవధాన్యాలు భూమిలో చల్లిన సుమారు 20 రోజుల నేలలో కలియదున్నడం వలన నత్రజని స్థిరీకరించబడుతుందని,భూసారం పెరుగుతుందని,నేల గుల్లబారి మిత్ర పురుగులు వృద్ధి చెంది జీవవైవిద్యం పెరగడంలో దోహదపడతాయని, నేలలో తేమ శాతం పెరిగి,మొక్కకు కావాల్సిన పోషకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ పియూ మేనేజర్ సాయి ప్రకాష్



రెడ్డి,రైతులు రాపెల్లి రాజయ్య,మండల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ బీసీ ఎమ్మెల్యే దివంగత జయరాములు స్మారకార్థం రోజున (24న) బీసీ సదస్సు

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి మాజీ బీసీ ఎమ్మెల్యే ఈనెల 24న 39వ వర్ధంతి సందర్భంగా నివాళుల కార్యక్రమం ఆయన ఘాటు వద్ద వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉంటుందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు . వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు బీసీ ల సనాయకులు అన్ని కుల సంఘాల నాయకులు ప్రజలు విద్యావంతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే దివంగత జయ రాములు రాములు గారి స్మారకార్థం ఈ నెల 24న ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి



మేఘారెడ్డి రాష్ట్ర జేఏసీ నాయకులు రాష్ట్ర లంబాడి పోరాట సమితి అధ్యక్షులు అన్ని కుల సంఘాల నాయకులు ఐక్యవేదిక నాయకులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు వనపర్తిలో జయరాములు పేరుతో ఉన్న గెస్ట్ హౌస్ ను పంచాయతీరాజ్ కార్యాలయానికి ఇచ్చారని వెంటనే మార్చి వనపర్తి మాజీ బీసీ ఎమ్మెల్యే దివంగత జయరాములు పేరుతో ఉన్న పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ మార్చాలని జిల్లా కలెక్టర్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతుల వడ్లకు బోనస్ ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**వనపర్తి, నేటిదాత్రి:**
రైతులు ప్రజలు విద్యార్థులు ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని టిఆర్ఎస్ మీడియా సెల్ ఇన్చార్జి నందిమల్ల అశోక్ సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి జోహేబ్ హుస్సేన్ చిట్యాల రాము వనపర్తిలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ వారి చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీ రైతుల మేనిఫెస్టో డిక్లరేషన్ విడుదల చేసిందని అన్నారు . వడ్లకు 500 జొన్నలకు 330 చెరుకు 8 30 ఎండుమిర్చి పసుపు 550 పప్పు లకు 350 మద్దతు ధరతో పాటు బోనస్



ఇస్తామని రైతులకు హామీ ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేసిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు . తెలంగాణ రాష్ట్రంలో వర్షానికి తడిసిన వడ్లను ఒక్క గింజ కూడా వదలకుండా పండించిన వాటిని కొనాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలు అయ్యాయని కరెంటు కోతలు లేకుండా నివారించాలని రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు రైతులు పండించిన వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వకుండా కుట్ర చేస్తుందని వారు మండిపడ్డారు వెంటనే రైతులకు బోనస్ రుణ మాఫీ విద్యు విద్యుత్తు కోతల్ లేకుండా 24 గంటల విద్యుత్ ను అమలు చేయాలని వారు కోరారు టి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు పరిశ్రమలకు గృహాలకు విద్యుత్ కోత లేకుండా చేసిందని వారు గుర్తు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు బుధవారం రోజు మండల కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే విజిట్ చేశారు అనంతరం సబ్ స్టేషన్లో ఉన్న లాక్ బుక్స్ ను తనిఖీ చేసి, ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాపై కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అవి సరికాదని అన్నారు. కరెంటు కోతలు ఎక్కడా లేవని, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలు నాశనం అయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు



ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తే ఊరుకునేది లేదన్నారు నిరంతర విద్యుత్ సరఫరా కు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ మండల వైస్ ఎంపీపీ విడుదనేని అశోక్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోట మియా ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ వార్డ్ మాజీ మెంబర్ మండ అశోక్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య సీనియర్ నాయకులు శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు వాషింగ్ మిషన్లో మంటలు చెలరేగి అగ్నిప్రమాదం

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వాషింగ్ మిషన్ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగాయి గ్రామానికి చెందిన బిటుకు లచ్చయ్య కుటుంబం వేరే గ్రామానికి వెళ్లడంతో బుధవారం మధ్యాహ్నం వాషింగ్ మిషన్ కారణంగా ఇంటిలో మంటలు చెలరేగడంతో అగ్ని ప్రమాదం జరిగింది దీంతో ఇంట్లో ఉన్నటువంటి సామాగ్రి పూర్తిగా మంటలతో అంటుకోవడం జరిగింది విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు గమనించి అప్రమత్తమై మంటలు చల్లార్చి చూడగా వాషింగ్ మిషన్ ద్వారానే ఇంటిలో మంటలు చెలరేగాయని తెలిసింది దీంతో ఆ కుటుంబానికి దాదాపు లక్ష



రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందిని తెలిపారు.. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

## జైపూర్ మండలంలోని పలు గ్రామాలలో పర్యవేక్షణ

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో మరియు ఇందారం, ముదిగుంట గ్రామపంచాయతీలను బుధవారం రోజున మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి .వెంకటేశ్వరరావు సందర్శించడం జరిగింది. జైపూర్ మండల కేంద్రంలోని గ్రామాలలోని సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి కంపోస్ట్ పిట్ లో కంపోస్ట్ ఎరువును తయారి విదానమును పరిశీలించి, కంపోస్ట్ పిట్ నందు వానపాములు బ్రతికి ఉండేలా చూడాలని సూచించడం జరిగింది. కంపోస్ట్ ఎరువు తయారు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, తయారు చేసిన కంపోస్ట్ ఎరువును నర్సరీ మరియు పల్లె ప్రకృతి వనం లోని మొక్కలకు వినియోగించాలని మరియు కంపోస్ట్ ఎరువును విక్రయించి అట్టి రూపాయలను గ్రామ పంచాయితీ సాధారణ నిధిలో జమచేయాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించడం జరిగింది. గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయించాలని, గ్రామంలో



ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని, ప్రతీ రోజు రహదారులు మరియు మురుగు కాలువలను శుభ్రం చేయుట, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ వంటి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ పంచాయితిలను పరిశుభ్రంగా ఉండే విదంగా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించడం జరిగింది. సేకరించిన డ్రై వేస్ట్ ను, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించి అట్టి రూపాయలను గ్రామ పంచాయితీ సాధారణ నిధిలో జమచేయాలని సూచించడం జరిగింది. మంచిర్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శి డి.వెంకటేశ్వర్ రావు. జైపూర్ మండలం పంచాయతీ అధికారి జి.అనిల్ కుమార్, ముదిగుంట గ్రామపంచాయతీ కార్యదర్శి పి.సురేష్, జైపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి.ఉదయ్ కుమార్, మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని రామారావు పేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, బెల్లంపల్లి మండలాధికారి రాజన్నతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులంతా సమన్వయంతో కృషి చేయాలని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల సంబంధిత వివరాలు విక్రయించిన ధాన్యం వివరాలను ప్రభుత్వం అందించిన ట్యాబ్లలో నమోదు చేయాలని, అలాగే కొనుగోలు కేంద్రాలకు



వచ్చే రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, వేసవి తాపం నుండి విముక్తి కలిగించే విధంగా నీడను, ఇతరత్రా మౌలిక సదుపాయాలను కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్ని సంచులు, వర్షా బావ పరిస్థితుల దృశ్యం ధాన్యం తడవకుండా టార్పల్లిలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యమును ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన మేరకు తరలించే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ సభావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ ఇన్చార్జ్ అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువా రం రోజున కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి-తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. అని, చదువుకున్న యువత,విద్యావేత్తలు



అలోచించి ప్రజా సమస్యల పై ప్రశ్నించే గొంతుకైనటువంటి తీన్మార్ మల్లన్న ని గెలిపించుకుందాం.యువత దేశానికీ వెన్నెముక,యువత రాజకీయల్లోకి రావాలి సరైన నాయకుడు తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలిఅని.భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మరియు భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు-అయితే ప్రకాష్ రెడ్డి సూచనలమేరకుక్లస్టర్ పరిధిలోని మరియు చిట్యాల మండలంలోని పట్టభద్రులందరికి ఈ నెల 27 న జరగబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకులి మీ మొదటిప్రాధాన్యత ఓటువేసి అధికమెజారిటీతో గెలిపించేవిధంగా తోడ్పడాలి అని పిలుపునిచ్చారు.

## అన్ని రకాల వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలి

### మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండు బానేష్

**మంచిర్యాల, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో 60శాతం దొడ్డు వడ్లను పండిస్తున్న రైతాంగాన్ని ద్రుష్టిలో కి తీసుకొని క్వింటాకు 500బోనస్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. వాన కాలం సీజన్లో సన్న వడ్లను 500రూపాయలు బోనస్ ప్రకటించటం, రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకొని సన్న రకాల వడ్లను సేకరించాలని తీసుకున్న నిర్ణయము హర్షనీయం 25రకాల సన్న వడ్లను పండించ టానికి రైతాంగం కృషిని కొనసాగిస్తున్నారు. హెచ్ ఎం టి - జె ఎస్



ఆర్ మహేంద్ర బి పి టి రకాలు కూడా ఎకరానికి 25,28,30, క్వింటాలు దిగుబడి వస్తుంది. సన్న రకాల వడ్లకు రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో మార్కెట్ కు మంచి అవకాశాలు ఉన్నాయి. అందుకే పంట రాగానే పచ్చి వడ్లనే మిలర్స్ ఎం ఎస్పీ కంటే ఎక్కువగా ధర పెట్టికొనుగోలు చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలలో మార్కెట్ లో దొడ్డు రకం వడ్లను సాగుచేస్తున్న రైతాంగం సాగు ఖర్చు తక్కువగా ఉంటుంది. అని వాతావరణం ఎట్లా ఉన్నా పండించు కునే అవకాశాలు ఎక్కువగా వస్తుంది అన్న ఆలోచనతో సాగు చేయడం జరుగుతుంది.ఈ పంట ను ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పారు.తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని చెప్పటం హర్షనీయ%శీ% దొడ్డు రకాల సాగుపై తెలంగాణలో అన్ని జిల్లాలలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి వారిని చైతన్య వంతం చేయటం ద్వారా ఏ ఏ ప్రాంతాలలో సన్న రకాలు సాగు చేయాలి దీనిపై పూర్తి అవ గాహన కల్పించడానికి ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి. 60శాతం ప్రస్తుతం దొడ్డు రకాలు సాగు చేయటం జరిగింది. క్రమక్రమంగా లాభసాటిగా ఉన్న సన్న రకాల ను పండించ టానికి ప్రభుత్వం రైతాంగంలో అవగాహన కల్పించడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.ప్రస్తుతం దొడ్డు రకం వడ్లకు 500బోనస్ ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కే ఎస్) మంచిర్యాల జిల్లా కార్యదర్శికొండు బానేష్ కోరారు.

# రూ.200కోట్లు కొట్టేసిన దంపతులు!




**హైదరాబాద్, నేటిధాత్రి :**
పిల్లల చదువుకు, పెళ్లికి, ఇల్లు కొనుక్కుందామని కొంత డబ్బును దాచుకోవాలని అనుకుంటారు. సామాన్యుడికి ఒక్కసారే లక్షలు రావు కనుక.. కొంచెం కొంచెం డబ్బును కూడేసి.. చిట్టీల రూపంలో దాచుకుంటూ ఉంటారు. అయితే ఇదే మోసగాళ్లకు పెట్టుబడిగా మారింది.
కష్టపడి రూపాయి రూపాయి పోగేసి.. సేవ్ చేయాలని అనుకుంటాడు పేద, మధ్యతరగతి మానవుడు. తిని తినక కొంత డబ్బును వెనకేసుకుంటాడు. పిల్లల చదువుకో లేక అత్యవసరాలకు పనికి వస్తుందని కాస్త కూడబెడుతుంటాడు. అయితే బ్యాంకులో పెడితే..లాభం ఏమీ ఉండదని భావించి.. దాచిన డబ్బులను ఎవరికో ఒకరికి అప్పు రూపంలో ఇస్తుంటాడు. లేదా చీటీల రూపంలో డబ్బులు కడుతుంటాడు. వారి ఆశే కొంపలకు ముప్పు తెచ్చిపెడుతుంది. చిట్టీల పేరుతో లక్షలు, కోట్లను వసూలు చేసి.. ఆ తర్వాత పెట్టా బేడా సర్దేస్తున్నారు వ్యక్తులు, సంస్థలు. ఇప్పటికే ఇలాంటి ఘటనలు కోకొల్లలు జరిగినా కూడా పేరాశ.. సగటు మానవుడ్ని మోసపోయేలా చేస్తుంది.
తాజాగా హైదరాబాద్‌లో ఓ చిట్ ఫండ్ కంపెనీ.. రూ. 200 కోట్ల ప్రజా డబ్బును తీసుకుని ఉడాయించింది. దీంతో చిట్టీలు కట్టిన ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. 510 మందిని పైగా మోసం చేసింది సదరు సంస్థ. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాకు చెందిన నిమ్మగడ్డ వాణీ బాల, మేక నేతాజీ భార్యా భర్తలు. సైదాబాద్‌లో నివసిస్తున్నారు. వాణీ హైదరాబాద్ అబిడ్స్ లోని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (టెస్కాబ్)లో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తోంది. ఆమె భర్త మేకా నేతాజీ, కొడుకు శ్రీ హర్షలు శ్రీ ప్రియంక ఎంటర్ ప్రైజెస్ పేరుతో చిట్ ఫండ్ కంపెనీ స్థాపించారు. ఈ క్రమంలో వాణి బాల.. తన బ్యాంకుకు డిపాజిట్లు చేసేందుకు వచ్చిన కస్టమర్లతో మాటలు కలిపి.. ఎక్కువ వడ్డీ ఆశ చూపించి తమ సంస్థలో చీటీలు కట్టేలా బ్రెయిన్ వాష్ చేసింది. ఈ క్రమంలోనే తన ఆఫీసుకు దగ్గరలోనే మరో ఆఫీసును కూడా తెరిపించింది వాణీ బాల.
తన వద్దకు వచ్చిన కస్టమర్లను అక్కడకు వెళ్లేలా ప్లాన్ చేసేది. అంతేకాకుండా తనతో వర్క్ చేసే అధికారులు, డీసీసీబీల సిబ్బంది, స్థానికులు,బంధువులు.. ఇలా తెలిసిన వారి చేత చిట్టీలు కట్టించింది. అలా 517 మంది నుండి రూ. 200 కోట్లు కాజేశారు. అయితే వాణీ బాల మరికొన్ని రోజుల్లో రిటైర్డ్ అవుతుండగా.. ఉన్నపళంగా సెలవులు పెట్టింది. అంతలో కంపెనీ సంస్థ కూడా మూత పడటంతో ఫోన్లో కాంటాక్ట్ అయ్యారు. అయితే ఇద్దరు ఫోన్లు స్విచ్ఛాఫ్ కావడంతో బోర్డు తిప్పేశారని అర్థం చేసుకున్న కస్టమర్లు లబోదిబోమంటున్నారు. ఇందులో ఐదు వందల మందిని పైగా మోసం చేసి.. ఆ డబ్బులతో ఉడాయించారు. కాగా, దాచుకున్న డబ్బులు పోవడంతో కన్నీటి పర్యంతం అవుతున్నారు బాధితులు. తమకు న్యాయం చేయాలంటూ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. ఇదిలా ఉంటే.. ఈ మోసం గురించి తెలంగాణ ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. దీంతో వాణీ బాలను విధుల్లో నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# తునికాకు వ్యాపారులు, కాంట్రాక్టర్లతో ఎస్పీ సమావేశం



**భద్రాచలం, నేటిధాత్రి :**
తెలంగాణ - ఛత్తీస్గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన తునికాకు వ్యాపారులు మరియు కాంట్రాక్టర్లతో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ నిషేధిత సిపిఐ మావోయిస్టుల వలన తునికాకు వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్న ఆదివా సీ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుం డా చూడాలని వారికి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ గురించి తిరిగే వ్యాపారులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. పరోక్షంగానైనా, ప్రత్యక్షంగానైనా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ వారికి సహకారం అందించినట్లు తెలిస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. ఆదివాసీ ప్రజలకు నష్టం వాటిల్లకుండా, వారి సంక్షేమం కొరకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.

# బాక్సర్ నిఖత్ జరీన్‌ను సన్మానించిన కమిషనర్ రోనాల్డ్ రోస్



**హైదరాబాద్, నేటిధాత్రి :**
బాక్సర్ నిఖత్ జరీన్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ ను జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్ సన్మానించారు. ఇటీవల కజకిస్తాన్‌లో జరిగిన ఎలోర్డా కప్ పోటీల్లో 52 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించిన బాక్సర్ నిఖత్ జరీన్ ను బుధవారం తన ఛాంబర్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విజేతగా నిలిచి బంగారు పతకం సాధించినందుకు అభినందించారు. మున్ముందు హైదరాబాద్ పేరు ప్రతిష్టలు దిశ, దిశల వ్యాపించేలా, దేశ గౌరవం ఇనుమడించేలా బాక్సింగ్ క్రీడలో మరింత రాణించాలని కమిషనర్ అభిలాషించారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి జిహెచ్ఎంసి కూడా కృషి చేస్తున్నది. బాల బాలికల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక సమ్మర్ కోచింగ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఆర్. ప్రేమ్ రాజ్, మాజీ ట్రెజరర్ కె.మహేశ్వర్, తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబురావు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లాకు వీరనారి చాకలి ఐలమ్మ పేరును పెట్టాలి

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్



**జనగామ జిల్లా, నేటిధాత్రి :**
జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు, అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ,రాష్ట్ర కళా మండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏదునూరి వీరన్న హాజరై మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం రజాకర్లపై వీరోచితంగా పోరాడి ప్రపంచ దేశాలను అబ్బురపరిచిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ. అంతే కాకుండా దొరలు భూములను తీసుకుని బహుజనులకు లక్షల ఎకరాలు పంచిన వీరవనిత అని వారన్నారు. జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ మాట్లాడుతూ పోరాటాల గడ్డ ఐన జనగామకు చాకలి ఐలమ్మ" జిల్లాగా పేరు పెట్టి ఆమెకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి ఈ విషయంపై పునరాలోచన చేయాలని కోరారు. జనగాం జిల్లా కేంద్రంలో ఆధునిక దోబీ ఘాటు నిర్మించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారులు మెంతెన కిష్టయ్య,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు,జిల్లా సంయుక్త కార్యదర్శి ఉల్లెంగుల చంద్రశేఖర్, బచ్చన్నపేట మండల అధ్యక్షులు కొన్నె వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

# వెల్లి విరిసిన మత సామరస్యం

- హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు
- భిన్నత్వంలో ఏకత్వం అని చాటిన ఆటో డ్రైవర్
- గత 8 సంవత్సరాలుగా స్వాములకు భిక్ష ఏర్పాటు



**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి :** లౌకికవాదం, మతసామరస్య పరిరక్షణలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శం. మరీ ముఖ్యంగా పల్లెల్లో ముస్లింలు, హిందువులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటారు... ఎవరికి కష్టం వచ్చినా.. ఒకరికొకరు అండగా ఉంటారు. హిందువుల పండుగల్లో ముస్లింలు.. ముస్లిం ప్రార్ధనల్లో హిందువులు పాల్గొంటారు... హిందూ ముస్లిం భాయి భాయి అని మరోసారి రుజువు అయింది. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ మహమ్మద్ సందాని హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా సందాని మాట్లాడుతూ, సిరిసేడు లో హిందూ ముస్లింలు సోదర భావంతో ఉంటామని హనుమాన్ మాలాదారులకు భిక్ష ఏర్పాటు చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. పేద కుటుంబానికి చెందినవాడనైన గత ఎనిమిది సంవత్సరాలుగా హనుమాన్ మాల ధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నానని.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో తన కుటుంబం చల్లగా ఉంటుందని ఆర్థికంగా ఎదుగుతూ ఆరోగ్యకరంగా ఉంటున్నామని తెలిపారు. హనుమాన్ స్వాముల సమక్షంలో శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, భజనలు చేసి అనంతరం పాఠశాల మైదానంలో సుమారు 100 హనుమాన్ భక్తులకు ఐదు రకాల వంటకాలు చేసి భిక్ష ఏర్పాటు చేశామని. తాను స్వయంగా భక్తులకు భిక్ష వడ్డన చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. అనంతరం స్వాములతో తన పిల్లలతో కలిసి భిక్ష చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కులమతాలకు అతీతంగా హనుమాన్ భక్తులకు భిక్ష ను ఏర్పాటు చేస్తున్న ఆటోడ్రైవర్ మహమ్మద్ సందాని ని గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు అభినందించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళు పంపిణీ



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
గత నెల 15వ తారీకు గుండాల గ్రామంలో వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం గుండాల ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన సంగతి విధితమే అందులో భాగంగా కంటి పరీక్షలు చేపించుకొని డాక్టర్లు సిఫారసు చేసిన వారికి కండ్లజోళ్లను ఉచితంగా బుధవారం గుండాల గ్రామంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్స్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి నరసింహారావు, వాసవి క్లబ్ సభ్యులు మానాల ప్రభాకర్, మానాల ప్రణీత్, మానాల శ్రవణ్, గౌరిశెట్టి సత్యనారాయణ, ప్రభాకర్ , తవిడిశెట్టి నాగరాజు, రాంబాబు, ఐత శ్రీశైలం, అయితనాగమల్లయ్య, అయిత పూజిత్, తాటిపల్లి సత్యం, తాటికొండ వీరన్న, గోలి కిరణ్ ఆర్ఎంపీ వైద్యులు మహమూద్, బాస్కర్, సత్యం ,రాములు ,సతీష్, సోలం సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్క రించుకుని బుధవారం రోజు అల్విన్ కాలనీ డివిజన్‌లో ఉన్న గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడ్డుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసారుశేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు గొట్టిముక్కల వెంక టేశ్వర రావు,బలింగ్ యాదగిరిగౌ డ్,యువ నాయకులు రామకృష్ణ గౌడ్,ప్రభాకర్,నవీన్రెడ్డి,నవాజ్,స య్యద్,రవి తదితరులు పాల్గొన్నారు.

# చిరుత చర్మంతో పట్టుబడ్డ అంతర్రాష్ట్ర స్మగ్లర్‌లు



**డెస్క్, నేటిధాత్రి :**
దేశంలో రోజురోజుకు వన్యప్రాణాల మనుగడగు అంతరించిపోతుంది. వ్యాపారం కోసం కొందరు స్మగ్లర్లు హత మార్చి వాటిని హతమార్చుతున్నారు. తాజాగా మరోసారి చిరుతపులి చర్మాన్ని స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.
వన్యప్రాణులు, వృక్ష జాతులు భూగోళంపై పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తాయి అంటారు. మరి అటువంటి వన్యప్రాణుల మనుగడగు మానవ కార్యకలాపాల వల్ల తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. ఈ క్రమంలోనే అడవులను జంతుజలం పూర్తిగా అంతరించిపోతుంది. అయితే ఈ వన్యప్రాణులను వేటాడకూడదని చట్టాలు చెబుతున్నా.. వేటగాళ్ల ఉచ్చులో ఆ మూగజీవాలు బలవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా.. ఆ వన్యప్రాణల మాంసం, చర్మం ఇతర అవయవాలతో వ్యాపారం చేయడం కోసం వాటిని వేటాడి హతమారుస్తున్నారు. తాజాగా ఓ చిరుతపులి చర్మాన్ని అమ్మేందుకు ప్రయత్నించిన అంతర్రాష్ట్ర స్మగ్లర్లను మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఆ వివరాల్లోకి వెళ్తే..
తాజాగా చిరుతపులి చర్మాన్ని అమ్మేందుకు ప్రయత్నించిన అంతర్రాష్ట్ర స్మగ్లర్లను మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. కాగా, ఆ వివరాలను చెన్నూర్ ఫారెస్టు ఆఫీస్ లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ తెలియజేశారు. అయితే ఛత్తీస్ గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాల పట్నంలోని బారెగూడ ప్రాంతం నుంచి కొంతమంది స్మగ్లర్లు.. మంచిర్యాలకు చిరుత చర్మం విక్రయించడానికి వస్తున్నారని సమాచారం రావడంతో.. కోటపల్లి ఎస్ఐ సిబ్బందితో రాపన్ పల్లి, సిరోంచ బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఇక ఆ సమయంలో బైక్పై చిరుత చర్మాన్ని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.
కాగా, వారిని విచారించగా రెండేండ్ల క్రితం బీజాపూర్ జిల్లా బోడగుట్ట అటవీ ప్రాంతంలో చిరుత పులిని హతమార్చమని, ఆ చర్మాన్నే అమ్మేందుకు తీసుకువస్తున్నామని ఒప్పుకున్నారు. అయితే వారిని అదుపులో తీసుకున్న పోలీసులు పులి చర్మంతో పాటు రెండు బైక్లు, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు దుర్గం పవన్, బాబర్ ఖాన్పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎఫ్ఎవో రమేశ్ తెలిపారు. నిందితులను పట్టుకున్న పోలీసులను ఏసీపీ వెంకటేశ్వర్ అభినందించారు. కోటపల్లి సీఐ సుధాకర్, ఎస్ఐ రవీందర్, కోటపెల్లి ఎఫ్ఆర్ వో రవి పాల్గొన్నారు.

# సన్న రకం దొడ్డు రకం అని తేడా లేకుండా 500 బోనస్ చెల్లించాలి

## జైపూర్ మండల్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్



**జైపూర్, నేటిధాత్రి:**
జైపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున జైపూర్ మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దూట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ సంస్థల ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునందన్ ఆదేశాల మేరకు రైతుల దగ్గర నుండి ప్రతి వరి గింజలు కొనుగోలు చేయాలని ప్రతి వరి పంటకు 500 రూపాయల బోనస్ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిందని, ఒకవైపు వర్షాకాలం ప్రారంభమవుతున్న వరి కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా ధాన్యం ఉందని తన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి రైతుల దగ్గర నుండి వడ్లను కొనుగోలు చేసి రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని అన్నారు. తదనంతరం పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జైపూర్ తహసిల్దార్ కి అందజేశారు. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్ మండల సీనియర్ నాయకులు రాజేశ్వరరావు షేగ్గం సంతోష్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ సస్పెన్షన్

- పరాయి స్త్రీతో సహజీవనం కొనసాగిస్తున్న ఆరోపణలపై ఒక ఎస్సైతో పాటు కానిస్టేబుల్ సస్పెండ్



**సిద్దిపేట, నేటిధాత్రి :**
పరాయి స్త్రీతో సహజీవనం వ్యవహారంలో సిద్దిపేట కమిషనరేట్ కు చెందిన కొమురవెల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం నాగరాజుతో పాటు, కరీంనగర్ జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ -1 ఐజీ ఏవీ రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు.
వివరాల్లోకి వెళ్తే... కొమురవెల్లి ఎస్సై నాగరాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇరువురు తమ భార్యలకు విడాకులు ఇవ్వకుండా ఇతర మహిళలతో సహజీవనం చేస్తున్నట్లుగా ఇరువురిపై ఆరోపణలు రావడంతో పాటు ఎస్సై నాగరాజు భార్య మానస తన పిల్లల కోసం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఇది మీడియా మధ్యమాల్లో ప్రచారం కావడంతో ఈ సంఘటనపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ విచారణ జరిపారు. నివేదికలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో పోలీస్ విభాగం కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ఎస్సై, కానిస్టేబుల్ పరాయి స్త్రీలతో సహజీవనం చేస్తున్నందుకు ఎస్సై నాగరాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లుగా మల్టీ జోన్ -1 ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అనుమానంతో భార్యను చంపిన భర్త



కమల(29) ఫైల్ ఫోటో

**హైదరాబాద్, నేటిధాత్రి :**
నేటికాలంలో దంపతుల మధ్య జరుగుతున్న చిన్నపాటి గొడవలే దారుణ ఘటనలకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వివాహేతర సంబంధం, ఆర్థిక సమస్యలు వంటివి దంపతుల మధ్య గొడవలకు కారణం అవుతున్నాయి. అక్రమ సంబంధాల కారణంగా హత్యలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని సార్లు అనుమానం పెను భూతంగా మారి..సంసారాన్ని నాశనం చేస్తుంది. తాజాగా ఓ వ్యక్తి భార్యపై అనుమానం పెంచుకున్ని అమానుషంగా ప్రవర్తించాడు. అర్ధరాత్రి సమయంలో ఆమె పాలిట యుముడిగా మారి..దారుణానికి ఒడిగట్టాడు.
అనుమానం అనేది పెనుభూతం అనే విషయం అందరికి తెలిసిందే. ఇది శృతిమించితే.. ఎంతటి ప్రమాదం.. అనేక ఘటనలే ఉదాహరణ. ఈ అనుమానం అనే భూతం శరీరంలోకి వ్యక్తి..ఇక పశువు కంటే దారుణంగా ప్రవర్తిస్తాడు. నిత్యం భార్యను చిత్రహింసలు గురి చేస్తున్న అనుమానపు భర్తలు ఎంతో మంది ఉన్నారు. ఇంకా దారుణం ఏమిటంటే.. కొందరు అయితే ఏకంగా భార్యను చంపేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఓ వ్యక్తి కూడా భార్యపై అనుమానం పెంచుకున్న భర్త దారుణానికి ఒడిగట్టాడు. జీవితాంతం తోడుంటానని అగ్నిసాక్షిగా వివాహమాడిన భర్తే ఆమెపాలిట కాలయముడి మారుడు. ఆమెకు అర్ధరాత్రి కాలరాత్రిగా చేసి అతి కిరాతకంగా హత్య చేశాడు. ఈ విషాదకర సంఘటన నగరంలోని ఉప్పల్ బ్యాంక్ కాలనీలో చోటు చేసుకుంది.
జనగామ జిల్లాకు చెందిన రమేశ్, కమల(29) దంపతులు చాలా కాలం క్రితం హైదరాబాద్ కి వచ్చారు. నగరంలోని ఉప్పల్ లో నివాసం ఉంటున్నారు. ఉప్పల్ లోని బ్యాంక్ కాలనీలో రమేశ్ దంపతులు ఉంటున్నారు. చాలా కాలం పాటు వారి సంసారం ఎంతో హాయిగా సాగిపోయింది. అయితే రమేశ్ లో దూరిన ఓ చెడు బుద్ధి..వారి సంసారాన్ని నాశనం చేసింది. భార్య అందంగా ఉండటంతో ఆమెపై రమేశ్ అనుమానం పెంచుకున్నాడని స్థానికులు చెబుతున్నారు. తరచూ ఆమెతో గొడవ పడే వాడని తెలుస్తోంది. ఈ క్రమంలో భార్యపై పెంచుకున్న అనుమానం బాగా పెరిగిపోయింది.
దీంతో సోమవారం అర్ధరాత్రి సమయంలో రమేశ్.. కమలను గొంతు నులిమి చంపేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్ కి వెళ్లి లొంగిపోయాడు. ఇక వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కమల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇలా అనుమానం కారణంగా ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు. అందుకే సంసారాల్లో, భార్యాభర్తల మధ్య అనుమానాలకు తావులేకుండా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

# నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
33/11 కేవీ వికాస్ సబ్ స్టేషన్ మరమ్మ తుల కారణంగా గురువారం రోజు విద్యు త్ కోతలు ఉంటాయని ఏఈ కేతావత్ హరిసింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 గంటల నుండి 12:30 11 కెవి కేంద్రీ య విహార్ మరమ్మతుల కారణంగా కేంద్రీయ విహార్ అపార్ట్మెంట్, మయూరి నగర్ పార్ట్ 1-30 నుండి 3 గంటల వరకు కరెంట్ కోతలు ఉంటాయని తెలిపారు.
11 కె.వి రెడ్డి కాలనీ, బి కే ఎంక్లేవ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా 3-30 గంటల నుండి 5 గంటల వరకు లెవెన్ కె.వి గోక రాజు ఫీడర్ మరమ్మతుల కారణంగా ఈ క్రింది ప్రాంతాల్లో కరెంట్ కట్ చేసే ఏరియాలు ఏవంటే గోకరాజు కాలేజ్ వెంకట్రాయి నగర్ కాలనీ, బాలాజీనగర్ లలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ అసౌక ర్యానికి వినియోగదారులు సహకరించ గలరని ఏఈ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన

## మాజీ సర్పంచ్ రణధీర్



**కొత్తగూడ/ గంగారం, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మార్మోగిన కొత్తగూడ మండల కేంద్రం వాడ వాడల సంకీర్తన హనుమాన్ ఊరేగింపు భారీగా తరలివచ్చిన హనుమాన్ మాల దారులు మరియు భక్తులు మండల కేంద్రంలో హనుమాన్ భక్తులచే హనుమాన్ నగర సంకీర్తన భారీ సంఖ్యలో తరలివచ్చిన హనుమాన్ భక్తులు మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన..చేసిన అనంతరం హనుమాన్ భక్తులకు మహా అన్నదానం చేసారు మల్లెల రణధీర్ ఏజెన్సీ లో ప్రజలు భక్తులు భక్తి భావం తో హనుమాన్ భక్తులను చుసిన విధానం చూసి పలువురు మెచ్చుకున్నారు

# విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకరం మోదీ



**దేస్క్,నేటిధాత్రి:**
విపక్ష ఇండియా కూటమికి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలోని స్రవస్థిలో బుధవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయని, క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన ఈ వ్యాధులు వ్యాప్తి చెందితే దేశమంతటా వ్యాప్తి చెంది నాశనం చేస్తాయని హెచ్చరించారు. మోదీ దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు ఇచ్చారని, ఇప్పుడు ఎస్పీ-కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని అన్నారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించిన ఇండ్లను గుంజుకుని వాటిని తమ ఓటు బ్యాంక్‌కు పంచేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకు పైగా జన్‌ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారని హెచ్చరించారు. మోదీ ప్రతి గామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్ కనెక్షన్లను కట్ చేసి మళ్లీ చీకటిలో ముంచుతాయని అన్నారు. తాను ప్రతి ఇంటికీ నీరందిస్తే ఎస్పీ-కాంగ్రెస్ నేతలు మీ ఇంటి పంపుల నుంచి నీటిని వీరు తీసుకెళ్లే ఘనులని మోదీ ఆరోపించారు. ప్రజల కోసం 60 ఏండ్లుగా ఏమీ చేయని వారు మోదీని నిలువరించేందుకు ఏకమయ్యారని ఎద్దేవా చేశారు. యూపీలో అదే పాత ఫ్లాఫ్ సినిమాతో అదే పాత క్యారెక్టర్లు, పాత డైలాగ్‌లతో ఇద్దరు వారసత్వ నేతలు బయలుదేరారని వారి ప్రయత్నాలు ఫలించబోవని రాహుల్, అఖిలేష్ యాదవ్‌లను ఉద్దేశించి మోదీ పేర్కొన్నారు.

# షెన్‌జెన్ వీసా ఫీజు 12 శాతం పెంపు భారతీయులపై తీవ్ర ప్రభావం




**దేస్క్, నేటిధాత్రి:**
ఐరోపా పర్యటనకు వెళ్లాలనుకునే వారికి ప్రయాణ ఖర్చు మరింత భారం కానుంది. ఇందుకు కారణంగా షెన్‌జెన్ వీసా ఫీజును పెంచడమే. ప్రపంచ వ్యాప్తంగా షెన్‌జెన్ వీసా ఫీజును 12 శాతం పెంచాలన్న ప్రతిపాదనను యూరోపియన్ కమిషన్ ఆమోదం తెలిపింది. స్లొవేనియా విదేశాంగ, యూరోపియన్ వ్యవహారాల శాఖ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. జూన్ 11వ తేదీ నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఈ పెంపు అమల్లోకి రానుంది. ఇప్పటి వరకూ పెద్దలకు షెన్‌జెన్ వీసా దరఖాస్తు రుసుం 80 యూరోలు ఉండగా%ా% ఇప్పుడు దాన్ని 90 యూరోలకు పెంచారు. ఇక 6-12 ఏండ్లలోపు పిల్లల వీసా ఫీజు 40 నుంచి 45 యూరోలకు చేశారు. ద్రవ్యోల్బణం, ఉద్యోగుల వేతనాల పెంపు తదితర కారణాలతో ఈ వీసా రుసుంను పెంచినట్లు యూరోపియన్ కమిషన్ తెలిపింది. అయితే యూరోపియన్ కమిషన్ నిర్ణయంతో భారతీయులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎందుకంటే యూరప్‌కు వీసా దరఖాస్తుల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో తాజా రుసుం పెంపు ప్రభావం భారతీయులపైనే ఎక్కువగా ఉ ండనుంది. ఇక చివరిసారిగా ఈ వీసా ధరలను 2020 ఫిబ్రవరిలో పెంచారు. అప్పుడు 60 యూరోలు ఉన్న దరఖాస్తు ఫీజు 80 యూరోలకు చేశారు.

## షెన్‌జెన్ అంటే..?

షెన్‌జెన్ అంటే 29 ఐరోపా దేశాల సమాఖ్య. 90 రోజుల వరకూ ఆయా దేశాల్లో పర్యటించేందుకు వీలుగా షెన్‌జన్ వీసాలను జారీ చేస్తుంటారు. 29 దేశాల్లో ఏ దేశం ఈ వీసాను జారీ చేసినా.. దానిపై ఇతర దేశాల్లోనూ పర్యటించే అవకాశం ఉంటుంది. ఇటలీ, ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రొయేషియా, డెన్మార్క్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, ఫిన్‌లాండ్, జర్మనీ, హంగేరీ, గ్రీస్, ఐస్‌లాండ్, నార్వే, పోలాండ్, పోర్చుగల్, రొమానియా, స్లొవాకియా, స్లొవేనియా, స్వీడన్, స్పెయిన్ తదితర దేశాలు ఈ కోవలోకి వస్తాయి.

# బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో చిన్నారి మృతి



**హైదరాబాద్, నేటిధాత్రి:**
కేరళకు చెందిన ఓ ఐదేండ్ల చిన్నారి 'బ్రెయిన్ ఈటింగ్ అమీబా'తో మృతి చెందింది. బాధిత బాలిక ఈ నెల 1న మళ్లీ 10వ తారీఖున స్థానికంగా ఉన్న చెరువులో స్నానానికి వెళ్లినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. కలుషితమైన ఆ నీటిలో ఉన్న ఫ్రీ లివింగ్ అమీబా ఆమె ముక్కుగుండా శరీరంలోకి వెళ్లి మెదడుపై తీవ్ర ప్రభావం చూపించినట్టు వైద్యులు గుర్తించారు. వ్యాధిని సకాలంలో కుటుంబసభ్యులు గుర్తించకపోవడం, వైద్య చికిత్స అందించడంలో అప్పటికే ఆలస్యం జరుగడంతో బాలిక మరణించినట్టు వెల్లడించారు. ఏమిటీ బ్రెయిన్ ఈటింగ్ అమీబా? పరాన్నజీవి కానటువంటి బ్యాక్టీరియా వర్గానికి చెందిన ఒక రకమైన అమీబాతో ఈ వ్యాధి వస్తుంది. కలుషితమైన నీటిలో జీవించే ఈ జీవి ముక్కు లేదా నోటిద్వారా శరీరంలోకి ప్రవేశించి మెదడును క్రమక్రమంగా పనిచేయకుండా చేస్తుంది. దీన్ని ఒకవిధంగా మెదడును తినేసే అమీబాగా పిలుస్తారు. ఈ వ్యాధి సోకినవారికి తొలుత తీవ్ర జ్వరం, తలనొప్పి, వాంతులు అవుతాయి. వెంటనే వైద్యసాయం అందించకపోతే బాధితుడు మరణించే ప్రమాదమున్నది. కేరళలో గతంలో 2017లో ఇకసారి, 2023లో మరోసారి ఈ కేసులు బయటపడ్డాయి. వైద్య భాషలో ఈ వ్యాధిని అమీబిక్ మెనింగోన్సిఫాలిటీస్‌గా పిలుస్తారు.

# ఇటలీ టు స్విట్జర్లాండ్ భారీ క్రూయిజ్‌లో అనంత్ వివాహం

**దేస్క్, నేటిధాత్రి:** అంబానీ ఇంట పెళ్లి సందడి మొదలైంది. ముకేశ్ అంబానీ నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ ఓ ఇంటివాడు అవుతున్న విషయం తెలిసిందే. రాధికా మర్చంట్ తో వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మార్చిలో వీరి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ కూడా అంగరంగ వైభవంగా జరిగాయి. గుజరాత్ జామ్ నగర్‌లో జరిగిన ఈ వేడుకలకు దేశ, అంతర్జాతీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఇక ఇప్పుడు వీరి పెళ్లికి అంబానీ ఫ్యామిలీ ముహూర్తం పెట్టేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే పెళ్లి వేడుకలు మొదలు పెట్టేశారు. వీరి వివాహం రెండు దేశాల్లో జరగనుంది. మొదట మే 29వ తేదీన ఇటలీ లో పెళ్లి వేడుకలు మొదలుకాగా.. జూన్ 1న స్విట్జర్లాండ్ లో ముగియనున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలు మొత్తం భారీ క్రూయిజ్ షిప్‌లోనే జరగనున్నాయి. ఈ వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులతోపాటు బాలీవుడ్‌లోని పెద్ద స్టార్స్ కూడా పాల్గొననున్నారు. మొత్తం 300 మంది వీవీఐపీలు ఈ వేడుకలకు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఇక ముకేశ్ అంబానీ, నీతా అంబానీ, ఆకాష్ అంబానీ మినహా మిగతా అంబానీ ఫ్యామిలీ మొత్తం ఇప్పటికే అక్కడికి చేరుకొని పెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. షారుక్ ఖాన్ కుటుంబం, రణబీర్ కపూర్ అలియా భట్, సల్మాన్ ఖాన్, ప్రియాంక చోప్రా %-% నిక్ జొనాస్, రణ్‌వీర్ సింగ్ %-% దీపిక పదుకొణె, కియారా అద్వాణీ సిద్ధార్థ్ మల్హోత్ర, సోనమ్ కపూర్ ఆనంద్ అహూజా సహా పలువురు స్టార్స్ అతిథుల లిస్ట్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడు రోజుల పాటు క్రూయిజ్‌లో జరిగే ఈ పార్టీలో నో ఫోన్ విధానాన్ని అనుసరించనున్నారు. ఈ వేడుకల అనంతరం జూలై 6 నుంచి 12 మధ్య ముంబైలో, ఆ తర్వాత ఢిల్లీలో కూడా వేడుకలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి.



# చెన్నై వైద్యుల ఘనత..

## ప్రపంచంలోనే మొదటిసారిగా కీహోల్ సర్జరీతో మెదడులో కణితి తొలగింపు

**చెన్నై, నేటిధాత్రి:**
చెన్నైలోని అపోలో క్యాన్సర్ సెంటర్స్‌కు చెందిన వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేశారు. ప్రపంచంలోనే మొదటిసారిగా కనుబొమ్మ నుంచి కీహోల్ సర్జరీ చేసి మెదడు లోపల ఉన్న కణితిని విజయవంతంగా తొలగించారు. ఇటీవల ఓ మహిళ(44) ద్విచక్ర వాహన ప్రమాదంతో దవాఖానలో చేరారు. ఆమెకు పరీక్షలు చేస్తున్న సమయంలో మెదడు లోపల ఉండే సెరిబ్రల్ కార్టెక్స్‌లో కణితి ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. రక్త నాళాల మధ్యన, మనిషి మాటలు, కదలికలను నియంత్రించే ప్రాంతంలో కణతి ఉంది. దీంతో మెదడు కణజాలం, రక్తనాళాల నుంచి సాధారణ సర్జరీ చేస్తే బాధితురాలికి పక్షవాతం, స్ట్రోక్, మాట్లాడే శక్తి కోల్పోవడం వంటి సమస్యల ముప్పు ఉందని వైద్యులు భావించారు. పైగా ఈ శస్త్రచికిత్స చేసేటప్పుడు పేషెంట్ మెలకువతో ఉండాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కొత్త రకమైన కనుబొమ్మ ద్వారా కీహోల్ సర్జరీ చేసి కణితిని తొలగించారు.



# మండుటెండల్లో ఇసుకలో పాపడ్ వేయించిన సైనికుడు

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. చాలాచోట్ల ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఎండలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఇక రాజస్థాన్‌లో ఎండల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే, సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతున్నది. ఎండలు ఎంత తీవ్రంగా ఉన్నాయో ఈ ఫొటో అద్దం పడుతున్నది. ఓ బీఎస్ఎఫ్ సైనికుడు రాజస్థాన్ బికనీర్‌లో ఇసుకపై పాపడ్‌ను వేయిస్తూ ఎండలు ఎంత దారుణంగా ఉన్నదో చూపుతుంది. ప్రతికూల పరిస్థితుల్లో మన దేశ సరిహద్దుల రక్షణలో భారత సైనికులు ఎలా భద్రతలో నిమగ్నమయ్యారో ఫొటోను చూస్తే తెలిసిపోతుంది. ఈ ఫొటో సోషల్ మీడియాల్‌గా మారింది. ఓ వైపు వేడి నుంచి ఉపశమనం పొందేందుకు జనం ఏసీలు, కూలర్లను ఆశ్రయిస్తుండగా.. మరోవైపు దేశ సరిహద్దుల్లో మన సైనికులు భానుడు కురిపిస్తున్న నిప్పుల వానను తట్టుకొని ప్రతికూల పరిస్థితుల్లో సైన్యం పహారా కాస్తున్నారు. వైరల్ అయిన ఫొటో బికనీర్‌లోని ఖాజువాలా పాక్ సరిహద్దులో ఉంది. రాజస్థాన్‌లో అత్యధికంగా వేడి బికనీర్‌లో ఉంటుంది.






# పవన్ కల్యాణ్ ఓజీ ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ ఆన్ ది వే..!

ఏపీలో పవన్ కల్యాణ్ ఎన్నికల షెడ్యూల్ అయిపోవడంతో ఇక సినిమాలకు సంబంధించిన వార్తల కోసం నెట్టింట తెగ వెతికేస్తున్నారు అభిమానులు. వారి కోసం ఇప్పుడొక ఎక్సయిటింగ్ న్యూస్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. అదేంటనే కదా మీ డౌటు. పవన్ కల్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఓజీ (%ూ+%). ఈ మూవీ ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ జూన్ 4న ఉండబోతుందన్న వార్త ఇప్పుడు ఫ్యాన్స్‌లో జోష్ నింపుతోంది. దీనికి సంబంధించి ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏమీ రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం తెగ ఎంజాయ్ చేస్తున్నారు ఫాలోవర్లు, ఫ్యాన్స్. ఇదే నిజమైతే ఓజీ ఫీవర్ సిల్వర్ స్క్రీన్‌పై ఎలా ఉండబోతుందో ఫస్ట్ సింగిల్‌తో ఓ అంచనాకు వచ్చేయొచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక పవన్ కల్యాణ్ త్వరలోనే మేకప్ వేసుకునేందుకు రెడీ అవుతున్నాడని.. జూన్ నుంచి షూటింగ్స్‌తో బిజీ కానున్నాడని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఓజీతోపాటు ఉస్తాద్ భగత్ సింగ్, హరిహరవీరమల్లు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. సాహో ఫేం సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఓజీ నుంచి ఇప్పటికే %ఎఖచీ+=జఎజుజుూఎ% గ్లింప్స్ లాంఛ్ చేయగా నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ తెరకెక్కిస్తున్న ఓజీ సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. టాలీవుడ్ సీనియర్ యాక్టర్ వెంకట్, కోలీవుడ్ భామ శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి రవి కే చంద్రన్ సినిమాటోగ్రాఫర్ కాగా.. ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్. పవన్ కల్యాణ్ ఖాతా నటిస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్, హరిహరవీరమల్లు చిత్రాలకు సంబంధించిన అప్‌డేట్స్ కూడా రావాల్సి






# అతను చేసిన పనికి షాకయ్యాను

అభిమానం హద్దులు దాటితే పిచ్చిగా పరిణమిల్లుతుంది. ఇలాంటి వారివల్ల సెలబ్రిటీలకు ఇబ్బందులు తలెత్తడం రివాజే. హీరోల కాళ్లమీద పడిపోవడం, హీరోయిన్లను తాకడానికి ప్రయత్నించడం.. ఇలాంటి దుశ్చర్యల వల్ల ఇబ్బందుల పాలైన నటీనటులు ఎందరో. బాలయ్య లాంటి సీనియర్ హీరోలు సహనం కోల్పోయి చేయి చేసుకునేది కూడా అందుకే. ఇటీవలే నటి కాజల్ అగర్వాల్‌కి కూడా ఇలాంటి చేదు అనుభవమే ఓ అభిమాని వల్ల ఎదురైందట. ఆ విషయాన్ని తన 'సత్యభామ' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో స్వయంగా కాజలే వెల్లడించింది. 'కొన్నాళ్ల క్రితం ఓ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నా. తొలి రోజు చిత్రీకరణ పూర్తయింది. నేను నా కేరవాన్‌లోకి వెళ్లిపోయాను. ఇంతలో ఆ సినిమా అసిస్టెంట్ డైరెక్టర్.. అనుమతి లేకుండా నా కేరవాన్‌లోకి వచ్చి తన చొక్కా విప్పేశాడు. నేను షాక్. విషయం ఏంటంటే.. తన గుండెలపై నా పేరును పచ్చబొట్టు వేయించుకున్నాడు తను. దాన్ని చూపించే ప్రయత్నం అదంతా. ఈ హఠాత్ పరిణామానికి భయపడిపోయాను. నాపై అభిమానాన్ని పచ్చబొట్టు రూపంలో ప్రదర్శించడం ఆనందమే. కానీ.. నా ప్రైవేటు ప్లేస్‌లోకి వచ్చి అలా ప్రయత్నించడం మాత్రం కరెక్ట్ కాదు కదా.. అదే సున్నితంగా చెప్పి హెచ్చరించాను. ఏదేమైనా అభిమానానికి కూడా హద్దులుండాలి.' అంటూ చెప్పుకొచ్చింది అందాల చందమామ కాజల్ అగర్వాల్.



# ప్రభాస్ 'బుజ్జి'ని కలవాలనుకుంటున్నారా ? మీకిదే అవకాశం!

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో వస్తున్న లేటెస్ట్ మూవీ 'కల్కి 2898. ఈ సినిమాకు మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. దీపిక, దిశా పటానీ హీరోయిన్లు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన భైరవ (ప్రభాస్) బుజ్జి వీడియో అభిమానులకు బిగ్? సర్?ప్రైజ్?గా నిలిచింది. ప్రభాస్ పెట్టిన ఇన్?స్టా స్టోరీ వల్ల ఈ ఎపిసోడ్?కు మరింత హైప్? పెరిగింది. అందులో భాగంగా భైరవ (ప్రభాస్?) బెస్ట్?ఫ్రెండ్?ను మేకర్స్ పరిచయం చేశారు. కీర్తి సురేశ్? వాయిస్? ఓవర్ ఇచ్చిన ఆ వీడియో చాలా ఇంట్రెస్టింగ్?గా సాగింది. అయితే బుజ్జి గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే మే 22 వరకు వెయిట్ చేయాల్సిందేనని చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్. బుజ్జి రివీల్‌కు సంబంధించిన ఈవెంట్‌ను నేడు రామోజీ ఫిల్మ్? సిటీలో జరుపనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. రామోజీ ఫిల్మ్? సిటీలో నేడు మా బుజ్జి భైరవని కలవండి! అంటూ రాసుకోచ్చారు. ఇక ఈ వేడుక నేడు సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభం కానుంది.

# ట్రెండింగ్‌లో తండేల్ నయా స్టిల్

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తండేల్. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో 23 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ యాక్టర్ నాగచైతన్య హీరోగా నటిస్తుండగా.. కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. తండేల్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి ఏదో ఒక అప్‌డేట్ బయటకు రిలీజ్ చేస్తూ మూవీ లవర్స్, అభిమానుల్లో జోష్ నింపుతోంది చైతూ టీం. తాజాగా చైతూ తండేల్ షూటింగ్ లొకేషన్ స్టిల్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. నాగచైతన్య ఫిషర్‌మెన్ అవతార్‌లో పడవపై నిలబడి తాడు చుడుతున్న లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. చైతూను ఇదివరకెన్నడూ కనిపించని విధంగా సిల్వర్ స్క్రీన్‌పై చూడబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తండేల్ తెరకెక్కుతుండగా.. గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తుండగా.. సాయిపల్లవి సత్య పాత్రలో అందరినీ ఇంప్రెస్ చేయబోతున్న ఇంట్రడక్షన్ వీడియో చెప్పకనే చెబుతోంది. తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా.. తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లకు సొంతం చేసుకుందని టాలీవుడ్ సర్కిల్ సమాచారం.





# కథపై అమితాసక్తి

ఒక్కసారి కథ నచ్చాక, ఇక సినిమా బాధ్యతంతా దర్శకుడిపై వేసేసి.. ప్రశాంతంగా షూటింగ్ కానిచ్చేస్తుంటారు రామ్‌చరణ్. కానీ దర్శకుడు బుచ్చిబాబు సాన సినిమా విషయంలో మాత్రం రామ్‌చరణ్ పూర్తిగా ఇన్వాల్వ్ అవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం 'గేమ్‌చేంజర్' షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్.. విరామం దొరికితే చాలు, బుచ్చిబాబు సినిమా కథా చర్చల్లో భాగమవుతున్నారట. ఆ కథ బాగా నచ్చడం వల్లే చరణ్ అంత అమితాసక్తి చూపిస్తున్నారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. పేపర్ వర్క్ విషయంలో పూర్తిగా ఇన్వాల్వ్ అవ్వడంతోపాటు పాత్రను అర్థం చేసుకునే పనిలో ఉన్నారట చరణ్. బుచ్చిబాబు కూడా చరణ్‌కి పూర్తిగా సహకరిస్తున్నారట. క్రీడా నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకటసతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహ్మాన్.

# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

- ప్రత్యేక దర్శనం చేయించిన అధికారులు
- రంగనాయక మండపంలో వేదాశీర్వచనం
- ఇరు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడి



**తిరుమల,నేటిధాత్రి:**
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద టీటీడీ అధికారి హరీంద్రనాథ్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.రేవంత్ రెడ్డి ఉదయం శ్రీవారికి తన మనవడి పుట్టువెంట్రుకల మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందేశారు. తెలంగాణరాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచెప్పారు.సంప్రదాయ దుస్తులు ధరించి భార్య, కూతురు, మనవడు, అల్లుడితో కలిసి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకంటే ముందు ఉదయం తన మనవడి పుట్టువెంటుకలను స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంతో మంచి సత్సంబంధాలు కలగి ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించానని రేవంత్ చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ వంతు సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సైతం సహకరిస్తుందని ప్రకటించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో నీటి సమస్యలు తీరాయన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణతో పాటు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని కోరుకున్నానని సీఎం రేవంత్ చెప్పారు. తిరుమల వెంకన్నను దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తిరుగుపయనం అయ్యారు. తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు. రేణిగుంట నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

# కల్లాల్లో పడిగాపులు

**సిద్దిపేట,నేటిధాత్రి:**
తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందన్నారు. చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారని చెప్పారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని పేర్కొన్నరు. ఒక వేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం సన్నవడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 29 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు. రూపాయికి 95 శాతం దొడ్డువడ్లు పండించే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి , కేవలం ఐదు శాతం సన్నబడ్లు పండించే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాల కోసం రైతుల పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రులు కల్లాల్లో తిరిగేవాళ్లు. ఇప్పుడు ఒక్క మంత్రి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయం తెలుసుకోవడానికి మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతులకు వడ్ల బోనస్ విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. డబ్బాలో ఓట్లు పడి, సీల్ పడ్డాక రైతులకు చావు కబురు చల్లగా చెబుతున్నారని ధ్వజమెత్తారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో హరీశ్‌రావు మాట్లాడి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అధికారంలోకి రావడానికి బాండ్ పేపర్ మీద 6 గ్యారెంటీలను రాసిన విధంగానే సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోనస్ విషయంలో ఆలోచించి సన్నవడ్లకే కాకుండా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులను రైతులు గ్రామాల్లో నిలదీస్తారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఎందుకీ తిరకాసు

**నిజామాబాద్,నేటిధాత్రి:**
హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమయ్యిందని బీజేపీ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపుల్లో ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆందోలనలను పట్టించుకోవాలని అన్నారు.
దేవుళ్లపై ఒట్ల పేరుతో ప్రజలకు కాంగ్రెస్ పంగనామం పెట్టిందని విమర్శించారు. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. వరి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడేమో ఆగస్టు 15లోగా చేస్తామని అంటున్నారని విమరశించారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని.. చాలా తక్కువ మంది మాత్రమే సన్న వడ్లు పండిస్తారని ఎంపి తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్దంగా ఉన్నా..సేకరణలో ఎందుకు మడతపేచీలు పడుతున్నారని అన్నారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వర్షాలకు ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే మొత్తం ధాన్యం కొనేందుకు ఎన్ని నెలల సమయం పడుతుందని మండిపడ్డారు. వర్షాలు పడి ధాన్యం తడిచిపోతుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. మంత్రులు గ్రామాల్లో తిరిగితే వాస్తవ పరిస్థితులు అర్థం అవుతాయని అన్నారు.

# 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

**హైదరాబాద్,నేటిధాత్రి:**
స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని బీసీ జనసభ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీ జనసభ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అడ్డుకోబోయిన పోలీసులతో ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. దీనితో కాసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. అయితే లోక్‌సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారన ఆరోపించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందిన కాంగ్రెస్.. మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వ కుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరాపార్కు దగ్గర వేలాది మందితో మహా ధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పుడు కూడా మొండిగా వెళ్ళితే.. జూన్ 15న సెక్రటేరియట్‌ను ముట్టడి చేయనున్నట్టు రాజారాం యాదవ్ ప్రకటించారు.

# బ్లాక్ మెయిలర్ కావాలా..గోల్డ్ మెడలిస్ట్ కావాలా.. మీరే తేల్చుకోండి.



**నర్సంపేట,నేటిధాత్రి :**
బిట్స్ బిలానిలో గోల్డ్ మెడల్ సాధించి, అమెరికాలో మాస్టర్ పూర్తి చేసుకొని గూగుల్ లాంటి అగ్రగామి సంస్థలో ఉద్యోగిగా పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కావాలా లేక నిత్యం అబద్దాలు బూతు మాటలతో రాజకీయాలు చేస్తూ అందరిని బ్లాక్ మెయిల్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కావాలో గ్రాడ్యుయేట్ సభ్యులు ఒకసారి ఆలోచించి మీరే తేల్చుకోండి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు ఎద్దేవా చేశారు.
వరంగల్,ఖమ్మం,నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాగంగా సన్నాహక సమావేశం నర్సంపేట పట్టణంలో ఆ నియోజకవర్గం పట్టభద్రులతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా జరిగింది.ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కెటిఆర్ హాజరైనారు.రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రైతుభరోసా, రుణమాఫీ లాంటి హామీలను తుంగలో తొక్కి.. తాజాగా బోనస్‌పై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రస్తుతం ఈ ప్రభుత్వం అలవిగానీ హామీలిచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదు అమలు చేశానని చెబుతున్నాడు. ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు కాలేదని ఆరోపించారు. ఫ్రీ బస్సులో ఆడోళ్లు కొట్టుకుంటున్నరు.సీట్లు దొరకట్లేదని పురుషులు బాధపడుతున్నారు. ఫ్రీ బస్సు కూడా ఫెయిలైందన్నారు. క్వింటాల్‌కు వరి ధాన్యానికి 500 బోనస్ ఇస్తా అన్నడు. నిన్న చావు కబురు చల్లగా చెప్పిండు. సన్న వడ్లకే బోనస్ ఇస్తడంట. అప్పుడేమో అన్ని వడ్లు అన్నడు.. ఇప్పుడేమో సన్నవడ్లు అంటున్నారు అని ఆ బోనస్ మాట కాస్తా బోగస్ అయ్యింది అని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.
ఇదే బోనస్ మాట ఎలక్షన్ల ముందు చెప్పి ఉండాలి కదా.. అని రాష్ట్రంలో రైతుకు 95 శాతం దొడ్డు బియ్యం పండిస్తున్నారు. సన్న వడ్లు పండించే 5 శాతం మంది కూడా బోనస్ తీసుకోరు. ఎందుకంటే సన్న వడ్లకు ప్రయివేటు మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ. 2,500 నుంచి రూ. 3 వేల వరకు ధర ఉంది. కాబట్టి గవర్నమెంట్ ఇచ్చే బోనస్ వైపు ఎవరూ చూడరని, మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపించారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బాగుండేది. ఇవాళ కరెంట్ కోతలు ఉన్నాయి. విత్తనాలు దొరకడం లేదు. ఎరువులు లేవు. నాట్లు వేసేటప్పుడు పడాల్సిన రైతుబంధు ఓట్లు వేసేటప్పుడు పడుతున్నది. డిసెంబర్‌లో పడాల్సిన రైతు బంధు మేలో పడుతుంది. ఇది కాంగ్రెస్ తీసుకొచ్చిన మహా మార్పు అని కేటీఆర్ విమర్శించారు. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆస్పత్రిలో ఐదు గంటల పాటు సాయంత్రం 4.30 నుంచి 9.30 దాకా కరెంట్ లేదు. ఐదు గంటలు కరెంట్ పోతే ఒక్క జనరేటర్ కూడా పని చేయలేదు. మరి నవజాత శిశువుల పరిస్థితి, ఐసీయూలో ఉన్న పేషెంట్ల పరిస్థితి ఏంటి..? ఇదేనా మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు చేస్తరని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలి అని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు.నోటిఫికేషన్ విడుదల చేయకుండా,పరీక్షలు నిర్వహించకుండా ఉద్యోగాలు ఎలా ఇస్తారు అని ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించాలని ఈ సందర్భంగా కెటిఆర్ సూచించారు.
ఈ ఎన్నికల ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమారయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. ఇప్పటికైనా దయచేసి మోసపోకండి.. గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి. నాకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది.. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు.రైతు భరోసా 15 వేలు ఇస్తా, భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ నమ్మబలికాడు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తానని అన్నాడు. కౌలు రైతులకు రైతు భరోసా రాలేదు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు. రెండోసారి కూడా వాడి చేతిలో మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా.. తెల్లారి లేస్తే బూతులు తిట్టుడు, వెకిలి పనులు చేసుడు కాంగ్రెస్ అభ్యర్థి లక్షణం. దందాలు చేయడం, బెదిరించడం వంటి కేసులు నమోదైనట్లు కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆడపిల్లల ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసులు, అనుమతి లేకుండా అమ్మాయిల ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పెట్టిన కేసులు, బ్లాక్ మెయిల్ చేసిన కేసులు.. ఇలా 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. కాబట్టి అభ్యర్థుల గుణగణాలు చూడాలి. మండలిలో వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా ఆలోచించండి. ఈ ఒక్క సీటుతో గవర్నమెంట్ రాదు.. పోదు. కానీ బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే నర్సంపేట యువత తరపున రేపు మండలిలో గల్లా పట్టి అడిగే పరిస్థితి మాత్రం ఉంటది. 2 లక్షల ఉద్యోగాలు, నోటిఫికేషన్లు ఎక్కడా అని అడిగే హక్కు ఉంటది. నిరుద్యోగ భృతి ఎక్కడా అని ప్రభుత్వాన్ని నిలదీసే వాయిస్ ఉంటది అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని రైతు బిడ్డలుగా, విద్యావంతులుగా గ్రహించి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేయకపోతే నష్టపోయేది మీరే అని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నోటిఫికేషన్లు ఇవ్వకపోయిన,జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఇవ్వకపోయినా పట్టభద్రులు మాకు ఓటేశారని ప్రభుత్వం అనుకుంతుందని తెలిపారు.ఎన్నికల హామీలో ఒక్క పరీక్షకు కూడా ఫీజు ఉండదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టెట్ ఫీజు రూ. 400 ఉండే. ఇప్పుడు రూ. 2 వేలు అయింది. మళ్లీ వాళ్లకు ఓటేస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు చేయరా..? ఆలోచించండి గ్రాడ్యుయేట్ మేధావులను అడిగారు. పదేండ్లలో తెలంగాణలో ఎంతో ప్రగతి సాధించాం. కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. ఐటీ ఎగుమతులు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయని తెలంగాణ తొలి ఐటి పరిశ్రమ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు.

## రాకేష్ రెడ్డి,తీన్మార్ మల్లన్న మధ్య తేడా చూడాలి.

ప్రస్తుతం జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, నిత్యం పచ్చి అబద్దాలతో బూతులు తిడుతూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ల మధ్య ఉన్న తేడాను గ్రాడ్యుయేట్స్ గుర్తించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వంలో
గతంలో నేను చేసిన అభివృద్ధి కనబడుతున్నదన్నారు.నేను తెచ్చిన ఆ అభివృద్ధి నిధులు ఖర్చులు చేయకుండా వృదా చేస్తున్నారని, నిధులు లాప్స్ కాకముందే పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రావు,
నాయకులు సతీష్ రెడ్డి,జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న,ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి,మున్సిపల్ చైర్మన్ రజినీ కిషన్,వైస్ చైర్మన్ వెంకట రెడ్డి,రాయిడి రవీందర్ రెడ్డి, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్ కుమార్, సుంకరి సంతోష్ రెడ్డి, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రాడ్యుయేట్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధిలో పాతుకు పోయిన రిటైర్డ్ ఉద్యోగులు

**వరంగల్,నేటిధాత్రి:**
తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించి స్త్రీనిధిలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎ.జి.యం స్థాయి విశ్రాంత నాబార్డ్ అధికారి అయిన జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో బి.విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఏర్రమల్ల.రమేష్ లాంటి అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయారని సమాచారం. రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్లకు ఏళ్లు కొనసాగుతుండటం ద్వారా సంస్థలో వున్న
సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడటంతో పాటు వారి వేధింపుల వలన సుమారుగా 400 మంది ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవడం జరిగింది. ఇదే విషయమై పలుమార్లు పాత,కొత్త ప్రభుత్వానికి, మంత్రులకు, ముఖ్యమంత్రి ప్రజావాణిలో వరుసగా పిర్యాధులు వెళ్లిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అంతే కాకుండా తమ హక్కుల గురించి ప్రశ్నించిన యస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారిపై అక్రమ బదిలీలు, ప్రమోషన్ల నిరాకరణ, వారి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, జీపీఎస్ ట్రాకింగ్ చేయడం, తప్పుడు ఫిర్యాదులు స్వీకరించి నిరాధార ఆరోపణలతో తప్పుడు వార్తలు వ్రాయించడం లాంటివి చేయడంతో వేధింపులు భరించలేక 6 గురు బాధిత ఉద్యోగులు జాతీయ రాష్ట్ర యస్సీ, ఎస్టీ, బిసి, మానవ హక్కుల కమిషన్ ,లేబర్ కమిషన్లను ఆశ్రయించడం జరిగింది. అంతే కాకుండా స్త్రీ నిధి బోర్డుకు అప్పీల్ చేసుకోగా బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ స్త్రీనిధి కి చాలా సంవత్సరాల నుండి సేవా చేస్తున్నారు కాబట్టి తొలగించడం కాకుండా మైనర్ పెనాలిటిని విధించి విధుల్లోకి తీసుకోవాలనే తీర్మానం చేయాలని చెప్పగా స్త్రీ నిధి యం.డి విద్యాసాగర్ రెడ్డి అట్టి ప్రతిపాదనను ఒప్పుకోకుండ ప్రిన్సిపల్ సెక్రటరీ మీటింగ్ కు రాలేదనే సాకుతో ఆ నిర్ణయాన్ని అమలుచేయలేదు. తదుపరి సమావేశంలో 15 మంది డైరెక్టర్లు సానుకులంగా స్పందించినా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఒప్పుకోలేదని అప్పీల్ రిజెక్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా యస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నా విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి సంస్థ ఉద్యోగులు, ఎస్సీ ఎస్టీ, బిసి కుల సంఘాల బాధ్యులు తీసుకువెళ్ళారు. ఈ క్రమములో ప్రభుత్వం అన్ని శాఖలలో, బోర్డులు, కార్పొరేషన్లలో పాతుకు పోయిన విశ్రాంత అధికారుల వివరాలు సేకరించి తొలగించేందుకు రంగం సిద్ధం చేసిందని తెలిసింది, మంత్రిగారు స్పందిస్తూ స్త్రీ నిధిలోని రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు అనేది కూడా ప్రభుత్వం దృష్టిలో వుంది కానీ ఎలక్షన్ కోడ్ కారణంగా నిర్ణయం తీసుకోలేకపోతున్నాము, కోడ్ ముగిసిన వెంటనే చర్యలు వుంటాయని తెలియజేశారు. స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి తొలగింపు అనివార్యం కావడంతో, కేవలం మేనేజింగ్ డైరెక్టర్గా తొలగించడమే కాకుండా ఆయన పీరియడ్లో జరిగిన స్త్రీనిధి లావాదేవీలను, నిధుల మళ్లింపు, ఐబీ ఫండ్, నైబర్ హుడ్ సెంటర్లు, వి.ఎల్.ఇ కమిషన్, పాలకుర్తి టైలరింగ్, శిక్షణ కార్యక్రమాలలో జరిగిన ఖర్చులు, జనరల్ బాడీ సమావేశం ఖర్చులు, కొనుగోలు లాంటి వాటిపై విజిలెన్స్ విచారణ జరపించి చర్యలు తీసుకోవాలని గిరిజన, ప్రజా సంఘాల కోరుతున్నారు.

# మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

**నల్లగొండ,నేటిధాత్రి:**
ప్రధాని మోడీకి సరితూగే వ్యక్తి దేశంలోనే లేరని బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ అని కొనియాడారు. కాశ్మీర్ లాల్ చౌక్ లో రాహుల్, ప్రియాంక స్వేచ్ఛగా తిరిగేలా చేశారని చెప్పారు. తూటాలతో ఉండే కాశ్మీర్ నేడు లక్షలాది మంది పర్యాటకులతో సందడిగా మారిందంటే దానికి మోదీ కారణమన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోదీ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారని చెప్పారు. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు లక్ష్మణ్. గ్యారెంటీలు, ఉచితాల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతి పై రేవంత్ సర్కార్ ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. యాదాద్రి జిల్లాలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని లక్ష్మణ్ అన్నారు. గ్యారెంటీ లు, ఉచితల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని, కేసీఆర్ వేల కోట్లు దోచుకొని రేవంత్ రెడ్డి కి చిప్ప చేతికి ఇస్తే ఆ చిప్ప పట్టుకొని పదహారు వేల కోట్లు అప్పు తెచ్చిడన్నారు లక్ష్మణ్. అంతేకాకుండా.. ఢిల్లీకి రెండు వేల కోట్ల రూపాయల కప్పం కట్టిన రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం, విద్యుత్ మీద జరిగిన అవినీతి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోదీ యాక్షన్ ఎ÷–లాన్ అని ఆయన అన్నారు. ఇకపోతే నల్లగొండ బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలేసిందని ఆమె అన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఏమైందో కాంగ్రెస్ నేతలు చెప్పాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పాలనలో పాలనరాహిత్యం అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం లేదు.. గెలిపిస్తే ప్రయోజనం కూడా లేదన్నారు డీకే అరుణ. నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు తెలిసిన ఏకైక వ్యక్తి బీజేపీ అభ్యర్థి అని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బిజెపి అభ్యర్థి విజయమే పరిష్కారమన్నారు.

# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది.
రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్‌యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో 2 నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బోనస్ ఇచ్చి కొనడానికి మీకు బాధ ఏంటని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుల్ని దగా చేసిందన్నారు. కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పారు? వరికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని చెప్పి యే ఒకటి కూడా అమలు చేసేలా లేదన్నారు. రైతులను నయవంచన చేసి అధికారం లోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు పెడుతూ ప్రజలకి మాత్రం పంగనామాలు పెడుతుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతుందన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతులకు చేయి ఇస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంత ధాన్యం పండిన యే రకం అయినా కేంద్రం కొంటుంది? రైతులకు అండగా కేంద్రం ఉంటుంది? డబ్బులు చెల్లిస్తుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది .. దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఖరీఫ్ సీజన్ ది రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదన్నారు. రబీలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందం చేసుకుంటే 33 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించింది ఈ ప్రభుత్వం అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తిన ? కొనుగోలు మాత్రం నామ మాత్రంగా నత్తనడకన నడుస్తుంది?రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న కోనుగులు చేసింది 75 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అన్నారు. సోనియమ్మ రాజ్యం అంటే రైతుల కన్నీళ్లు చూడడమా అని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఎఫ్‌సిఐకి చేరే వరకు అయ్యే ఖర్చు మొత్తం భరుస్తుంది? రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక్క పైసా కూడా భారం కూడా పడదు? ఇంకా కమిషన్ ఇస్తుంది కేంద్రం? కమిషన్ డబ్బులతో నే ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దొడ్డు రకం వేస్తే అడ్డుకుంటామని సీఎం అంటున్నారని తెలిపారు. ఇప్పుడు ఎందుకు బోనస్ చెల్లించడం లేదో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. మీ గారెంటీలు గారడీలు కాకుంటే తెలంగాణ ఓట్ల మీద మీకు గౌరవం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఇప్పుడు కళ్ళాలలో ఉన్న దాన్యం కు బోనస్ చెల్లించి కోనాల్సిందే అని డిమాండ్ చేశారు. ధాన్యం మీద కనీస ధర 61 శాతం కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. సన్న బియ్యం కి వెయ్యి బోనస్ ఇవ్వాలన్నారు. మిగతా ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం వెయ్యి రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. రుణమాఫి చేయని కారణంగా రైతులు కొత్తగా రుణం తెచ్చుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు రైతులు అప్పులు ఎక్కడ తెచ్చుకోవాలి? రైతు బతుకు ఏంది? అని ప్రశ్నించారు. ఆగస్టు లో రుణమాఫీ చేస్తారనే నమ్మకం లేదన్నారు. ఆగస్టు వరకు వర్షాలు పడకుండా రేవంత్ రెడ్డి ఏమైనా ఆపుతారా? అని వ్యంగాస్త్ర వేశారు. 6 గ్యారంటీల పై సోనియమ్మ సంతకంతో ఇంటింటికి లెటర్ రాసింది కాంగ్రెస్ అన్నారు. భారత దేశాన్ని మోసం చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ ఆలోచన గుంట నక్క కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు.ఎన్ని తరాలు మారినా కాంగ్రెస్ తీరు మారదన్నారు. 15 వందల తెలంగాణ బిడ్డల ప్రాణాలు తీసినందుకు సోనియా గాంధీ నీ జూన్ 2 న ఆవిర్భావ దినోత్సవం కు పిలుస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సోనియా గాంధీ ఎలా వస్తారు? అని మండిపడ్డారు. తెలంగాణను ప్రజలు దంచి తెచ్చుకున్నారు? సోనియా ఇవ్వలేదన్నారు. సోనియా వారసత్వ రాజకీయాలకు నాయకురాలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల పోరాటం చేసి సుష్మ స్వరాజ్ పోరాటం తో తెలంగాణ వచ్చిందన్నారు. మార్కెట్ యార్డు లు విజిట్ చేస్తానని కిషన్ రెడ్డి అన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999